తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 315 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | గురువారం 28.05.2026 | పేజీలు : 12 | వెల : 6/-

# రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యం

**పాలనలో దూకుడు చూపిస్తాం.. - మహానాడులో సీఎం చంద్రబాబు**

**మహానాడు వేదికగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన చంద్రబాబు**

**ఎన్నికల నేపథ్యంలో హైబ్రిడ్ పద్ధతిలో మహానాడు నిర్వహణ**

**టీడీపీ కార్యకర్తల త్యాగాలను, పోరాటాలను గుర్తు చేసుకున్న సీఎం**

**రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే బీజేపీ, జనసేనతో పొత్తు అని స్పష్టీకరణ**

**పాలనలో దూకుడుగా, ప్రగతిశీలంగా ముందుకు వెళతామని వెల్లడి**

విజేత, ఏపీ బ్యూరో : తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా పార్టీ శ్రేణులకు, ప్రజలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పాలనలో దూకుడుగా, ప్రగతిశీలంగా ముందుకు వెళుతుందని ఆయన ఉద్ఘాటించారు. మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో హైబ్రిడ్ పద్ధతిలో మహానాడు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించిన మహానాడులో ముఖ్యమంత్రి వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. "మీటింగ్ మోడల్ మారిందే తప్ప, మహానాడు విధానం మారలేదు. వాహనాల హోరు తగ్గిందేమో కానీ, కార్యకర్తల్లో జోరు తగ్గలేదు" అంటూ ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు.గత ఐదేళ్లలో పార్టీ ఎదుర్కొన్న కష్టాలను, కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు ఉద్వేగంగా గుర్తుచేసుకున్నారు. దాడులు,



హింస, అక్రమ కేసులు, వేధింపులు ఎదురైనా టీడీపీ వెనకడుగు వేయలేదని అన్నారు. "నరహంతకులు పీకలు కోస్తున్నా మన కార్యకర్తలు జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా 'జై చంద్రబాబు, జై తెలుగుదేశం' అంటూ అమరుడయ్యారు. ఆ స్ఫూర్తి కలకాలం నిలుస్తుంది" అని ఆయన నివాళులర్పించారు. తనను అక్రమంగా జైల్లో పెట్టారని, లోకేశ్ యువగళం పాదయాత్రను అడ్డుకున్నారని, అయినా ప్రజాస్వామ్యం కోసం టీడీపీ నిలబడిం దని వివరించారు.

## ప్రతి పల్లెకు.. బ్రాడ్‌బ్యాండ్ వెలుగు!



**- గ్రామీణ ఇంటర్నెట్‌పై కేంద్రంతో సీఎం కీలక చర్చలు**

- తెలంగాణ పల్లెలకు టీ-ఫైబర్‌తో నిరంతర హై-స్పీడ్ ఇంటర్నెట్!
- టీ-ఫైబర్ ప్రాజెక్టు వేగవంతానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్; సీఎం రేవంత్ చొరవ.
- 'రింగ్ ఆర్కిటెక్చర్' నెట్‌వర్క్‌తో గ్రామాల్లో ఇకపై అంతరాయం లేని డిజిటల్ సేవలు.
- తొలిదశలో 3,089 గ్రామాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ పునరుద్ధరణ.
- ఇంటింటికీ బ్రాడ్‌బ్యాండ్: ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ దిశగా తెలంగాణ అడుగులు!



విజేత, హైదరాబాద్, మే 27 : తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించే లక్ష్యంగా అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ (ఏబీపీ) కింద టీ-ఫైబర్ ప్రాజెక్టును సజావుగా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందాన్ని త్వరగా కుదుర్చుకోవడం, పెండింగ్ నిధుల సత్వర విడుదల, మండలం నుంచి గ్రామ పంచాయతీ రింగ్ నెట్‌వర్క్ వ్యవస్థలను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేయడంపై స్పష్టమైన విధానం తీసుకురావాలని ముఖ్యమంత్రి కోరగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి, ఇంటికి నాణ్యమైన ఇంటర్నెట్ అందించాలనే దార్శనికతతో.. ఏబీపీలో భాగంగా రాష్ట్రం ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటు చేసి కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకోవాలని, తద్వారా గ్రామ పంచాయతీలను కలుపుతూ రింగ్ ఆర్కిటెక్చర్ విధానంలో ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ విధానం వల్ల ఒక మార్గంలో అంతరాయం ఏర్పడినా ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిరంతర సేవలు అందుబాటులో ఉంటాయి. భవిష్యత్తు అవసరాలకు సరిపడేలా ఫైబర్‌నెట్ మౌలిక సదుపాయాలు కల్పించే ఈ కార్యక్రమంలో భాగంగా.. మొదటి దశలో నెట్‌వర్క్ దెబ్బతిన్న ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లోని 3,089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ పునరుద్ధరించనున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి. అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ డి. అనుదీప్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## త్రిభాషా సూత్రం కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు సుప్రీంకోర్టు నోటీసులు

2

- ❖ జులై 1 నుంచి 9, 10వ తరగతి విద్యార్థులకు త్రిభాషా సూత్రం
- ❖ త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్
- ❖ రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని కేంద్రానికి నోటీసులు

విజేత, హైదరాబాద్, మే 27 : ఎన్సీఈఆర్టీలో త్రిభాషా సూత్రానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్ఈ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. భాష అనేది ఛాయిస్ అని, దీనిని బలవంతంగా రుద్దలేమని కపిల్ సిబాల్ అన్నారు. ఈ వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను జులై రెండోవారానికి వాయిదా వేసింది. త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి సీబీఎస్ఈ లాజిస్టికల్ సంసిద్ధతపై నివేదిక సమర్పించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీని ఆదేశించింది. మరోవైపు, ఎనిమిదో తరగతి ఎన్సీఈఆర్టీ పుస్తకంలో న్యాయవ్యవస్థను కించపరిచేలా అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2026-27 విద్యా సంవత్సరంలో 9, 10వ తరగతి విద్యార్థులు రెండు జాతీయ భాషలతో పాటు మొత్తం మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సీబీఎస్ఈ పేర్కొంది. విదేశీ భాషను చదవాలనుకునే విద్యార్థులు తృతీయ భాషగా దానిని ఎంపిక చేసుకోవచ్చని పేర్కొంది.



## ఓటరు జాబితాలో పేరు లేకపోతే పౌరసత్వం పోయినట్లు కాదు : సుప్రీంకోర్టు

- ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ చట్టబద్ధం
- ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు
- మే 30 నుంచి ఆఖరి విడత ప్రక్రియ
- నిబంధనల ప్రకారమే ఈసీ చర్యలని స్పష్టీకరణ
- విపక్షాల అభ్యంతరాలకు బ్రేక్ వేసిన తీర్పు

2



## అరణ్య ఫామ్‌హౌస్‌కు బండి భగీరథ్‌ను తీసుకువెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్

- బాధితురాలు, ఆమె తల్లి స్టేట్‌మెంట్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు
- మొయినాబాద్ మండలం లోని ఫామ్‌హౌస్‌లో సీన్ రీకన్‌స్ట్రక్షన్
- మూడు రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి



2

## తొలి హైడ్రోజన్ రైలుకు గ్రీన్ సిగ్నల్..

**- ప్రత్యేక దేశాల జాబితాలో చేరిన భారత్**



- జింద్-సోనిపట్ మార్గంలో హైడ్రోజన్ రైలుకు భారత రైల్వే ఆమోదం
- 10 బోగీలతో, గంటకు 75 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణం
- పర్యావరణ హితమైన హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం
- జింద్‌లో ప్రత్యేకంగా హైడ్రోజన్ రీఫ్యూయలింగ్ కేంద్రం ఏర్పాటు
- అమెరికా, జర్మనీ, జపాన్ వంటి దేశాల సరసన చేరిన భారత్

2

## ఐపీఎల్ 2026 సన్‌రైజర్స్ కథ ముగిసింది..

**- ఎలిమినేటర్‌లో రాజస్థాన్ ఘనవిజయం!**



- ఐపీఎల్ 2026 ఎలిమినేటర్‌లో 47 పరుగుల తేడాతో ఓడిన సన్‌రైజర్స్
- క్వాలిఫయర్-2కి చేరిన రాజస్థాన్ రాయల్స్
- 29 బంతుల్లో 97 పరుగులతో చెలరేగిన వైభవ్ సూర్యవంశీ
- భారీ లక్ష్య ఛేదనలో తడబడిన హైదరాబాద్ బ్యాటింగ్ లైనప్
- టోర్నీ నుంచి నిష్క్రమించిన సన్‌రైజర్స్ హైదరాబాద్

2

## హైదరాబాద్‌లో జలమండలి షాక్..

**మంచినీటిని వృథా చేశారంటూ రూ.10 వేల జరిమానా**

- ❖ తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించినందుకు చర్య
- ❖ బంజారాహిల్స్ లోని రోడ్డు నెంబర్ 12లో ఘటన
- ❖ తాగునీటితో దుకాణ ప్రాంగణాన్ని కడిగిన వ్యక్తికి జరిమానా

విజేత, హైదరాబాద్, మే 27 : హైదరాబాద్‌లో మంచినీటిని వృథా చేసినందుకు జలమండలి ఒక వ్యక్తికి రూ.10 వేల జరిమానా విధించింది. తాగునీటిని ఇతర అవసరాలకు ఉపయోగించినందుకు గాను అధికారులు ఈ చర్య తీసుకున్నారు. బంజారాహిల్స్‌లోని రోడ్డు నెంబర్ 12లో ఆరెంజ్ ట్రీ ఫర్నీచర్ దుకాణం వద్ద ఈ ఘటన జరిగింది. తాగునీటితో ఒక వ్యక్తి దుకాణ ప్రాంగణాన్ని కడిగాడు. తనిఖీల సందర్భంగా జలమండలి అధికారులు దీనిని గుర్తించారు. స్వయంగా రంగంలోకి దిగిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంచినీటిని వృథా చేస్తున్న వ్యక్తిని గుర్తించి అక్కడికక్కడే రూ.10 వేల జరిమానా విధించారు. ఈ క్రమంలో నగర ప్రజలకు జలమండలి అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తాగునీటిని కేవలం తాగడానికి, గృహ



అవసరాలకు మాత్రమే వినియోగించాలని సూచించారు. రోడ్లు, ఇళ్ళు, వాహనాలు కడగడానికి ఉపయోగించకూడదని అన్నారు. నీటి వృథాను అరికట్టడంలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవని జలమండలి హెచ్చరించింది.

# రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యం





మొదటిపేజీ తరువాయి..

టీడీపీ ఆవిర్భావం, సిద్ధాంతాలను చంద్రబాబు పునరుద్ఘాటించారు. "కూడు, గూడు, నీడ వంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించింది. జాతీయ జెండా దేశానికి గౌరవం అయితే, పసుపు జెండా తెలుగువారి ఆత్మగౌరవం" అని ఆయన అభివర్ణించారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై టీడీపీ నిరంతరం పోరాటం చేస్తోందని, ప్రజల్లో ఆదరణ చెక్కుచెదరలేదని తెలిపారు. బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నామని, ప్రజలు ఆ బాధ్యతను తమకు అప్పగించారని అన్నారు.మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. గతంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పిస్తే, నేడు 'తల్లికి వందనం' వంటి పథకాలతో వారి గౌరవాన్ని పెంచుతున్నామన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు టీడీపీ పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

గొడ్డలి పార్టీకి నెవర్ అగైన్..

ఇగోలకు పోవద్దు.. అభివృద్ధి మంత్రం మనది.. నేతలకు చంద్రబాబు హితవు

గత ప్రభుత్వ పాలనపై మహానాడులో సీఎం చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. గొడ్డలి పార్టీకి, టీడీపీకి పోలికే లేదన్నారు. వారిది విధ్వంసమైతే మనది అభివృద్ధి అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. పేదలకు కావాల్సింది సంక్షేమమే తప్ప గొడ్డలివేట్లు కాదని, యువతకు ఉద్యోగాలు కావాలి కానీ గొడ్డలిపోట్లు కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. "వేట కొడవళ్ల నుంచి గొడ్డలి పార్టీగా మారడం వారి విధానం. ఐటీ నుంచి క్వాంటం వైపు ఎదగడం మన విధానం. బోత్ ఆర్ నాట్ సేమ్" అంటూ టీడీపీ, వైసీపీల మధ్య ఉన్న తేడాను వివరించారు. గొడ్డలి పార్టీ చేసే కుయుక్తులకు భయపడబోమని, ఎన్ని ప్రయత్నాలు చేసినా టీడీపీని అడ్డుకోలేరని హెచ్చరించారు.

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనక్కి వెళ్లిపోయిందని చంద్రబాబు ఆరోపించారు. "విశాఖలో రైల్వే జోన్ కోసం కనీసం 52 ఎకరాల భూమిని కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం వారిది. కూటమి అధికారంలోకి వచ్చాకే రైల్వే జోన్‌ను సాధించుకున్నాం" అని తెలిపారు. గత పాలకులు 32 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపారని, డిస్కమ్‌లను 1.35 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచబోమని మాటిచ్చామని, ఇప్పుడు కూడా అదే మాట మీద ఉన్నామని, తొలిసారిగా విద్యుత్ ఛార్జీలకు సంబంధించి ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. గుంతలు పడ్డ రోడ్లను బాగుచేయడంతో పాటు, 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామని వివరించారు.భూ వివాదాలకు కారణమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామని, రికార్డులు ట్యాంపర్ కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని చంద్రబాబు వెల్లడించారు. నాలా యాక్టును కూడా రద్దు చేసి, ఇప్పుడు రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఏర్పడిన ఇంధన కొరత, ఆక్వా రంగ సంక్షోభాన్ని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు హామీ ఇచ్చారు.

దేశంలో ఏ పార్టీకి లేని బలమైన కేడర్ టీడీపీకి ఉందని, పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని చంద్రబాబు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం లాంటిదని, ఇక్కడ శిక్షణ పొందిన వారే అన్నిచోట్లా రాణిస్తున్నారని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటికే 160 కోట్లు ఖర్చు చేశామని, "మై హెల్త్ యాప్" ద్వారా వారి ఆరోగ్య బాధ్యతను కూడా పార్టీ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి..

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏ ఎన్నికైనా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, నేతలు ఇగోలకు పోకుండా మిత్రపక్షాలతో సమన్వయంతో ముందుకు సాగాలని హితవు పలికారు. "ఆరోగ్యకర, సంపన్న, సంతోష ఏపీ" (హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ) నిర్మాణమే తమ లక్ష్యమని, మహానాడు సాక్షిగా తెలుగు జాతి కోసం పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల విజయాన్ని మళ్లీ పునరావృతం చేసేలా అందరూ కలిసి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు. కాగాఈ ఏడాది మహానాడు చరిత్రలోనే ఒక సరికొత్త రికార్డు సృష్టించింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1,850 క్లస్టర్లలో ఒకే సమయంలో వర్చువల్ (హైబ్రిడ్) విధానంలో ఈ సమావేశాలు నిర్వహించారు. అందులో భాగంగానే విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన 82 క్లస్టర్లలో భారీ స్క్రీన్లను అమర్చారు. మంగళగిరి ప్రధాన వేదిక నుంచి సాగిన ప్రత్యక్ష ప్రసారాన్ని, సీఎం చంద్రబాబు సహా ఇతర నేతల ఉపన్యాసాలను వేలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఏకకాలంలో వీక్షించి ఈ డిజిటల్ మహానాడును విజయవంతం చేశారు.

## ఓటరు జాబితాలో పేరు లేకపోతే పౌరసత్వం పోయినట్లు కాదు : సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి..

విజేత, న్యూ ఢిల్లీ : ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థించిన సుప్రీంకోర్టు పౌరసత్వంపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ప్రక్రియపై దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం ఓటరు జాబితా నుంచి వ్యక్తి పేరు తొలగించినంత మాత్రాన పౌరసత్వం రద్దయినట్లు కాదని స్పష్టం చేసింది.

ఎన్నికలకే పరిమితం

చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓటరు జాబితా సవరణ కేవలం ఎన్నికల్లో పాల్గొనేందుకు మాత్రమే పరిమితమని పేర్కొంది. ఓటరు జాబితాలో పేరు చేర్చాలా? వద్దా? అని నిర్ణయించే అధికారం మాత్రమే ఎన్నికల సంఘానికి ఉందని స్పష్టం చేసింది. అంతేకానీ ఒక వ్యక్తి పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు ఈసీకి లేదని తెలిపింది.

అనుమానిత పేర్లు కేంద్రానికి

పౌరసత్వంపై అనుమానంతో ఓటరు జాబితా నుంచి తొలగించిన వారి పేర్లను మాత్రం కేంద్ర హోం శాఖకు పంపాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ వివరాలను నాలుగు వారాల్లోగా కేంద్ర ప్రభుత్వానికి అప్పగించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో గత కొంతకాలంగా ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు తెరపడింది.

ఎన్నికలలోపే తేల్చాలి

కేంద్ర ప్రభుత్వం ఈ వివరాలను అందుకున్న తర్వాత పౌరసత్వ చట్టం 1955 ప్రకారం ఆయా వ్యక్తుల పౌరసత్వ క్లెయిములపై విచారణ జరపాలని కోర్టు పేర్కొంది. తదుపరి అసెంబ్లీ లేదా స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే ఈ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఒకవేళ విచారణలో వారు భారత పౌరులని తేలితే వెంటనే వారి పేర్లను మళ్లీ ఓటరు జాబితాలో పునరుద్ధరించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది.

## అరణ్య ఫామ్‌హౌస్‌కు బండి భగీరథ్‌ను తీసుకువెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్ : పోక్సో కేసులో నిందితుడు బండి భగీ రథ్‌ను పేట్‌బషీరాబాద్ పోలీసులు కస్టడీకి తీసుకుని మొయినాబాద్ మండలంలోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తీసుకువెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. ఇప్పటికే పోలీసులు బండి భగీరథ్ నలుగురు స్నేహితులను ప్రశ్నించారు. బాధితురాలు, ఆమె తల్లి స్టేట్‌మెంట్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. అరణ్య ఫామ్‌హౌస్‌లో తన కుమార్తెపై అఘాయిత్యం జరిగిందని బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమార్తెను ఒత్తిడి చేసి మద్యం తాగించి, అనంతరం అనుచితంగా ప్రవర్తించినట్టు ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు బండి భగీరథ్‌ను కస్టడీకి తీసుకువెళ్లి, సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. ఈ నెల 16వ తేదీన అరెస్టైన బండి




భగీరథ్ ప్రస్తుతం చర్లపల్లి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. మల్కాజ్‌గిరి కోర్టు మూడు రోజుల కస్టడీకి అనుమతించిన నేపథ్యంలో పోలీసులు ఈరోజు ఉదయం చర్లపల్లి కేంద్ర కారాగారానికి చేరుకుని, అతడిని కస్టడీకి తీసుకున్నారు.

## తొలి హైడ్రోజన్ రైలుకు గ్రీన్ సిగ్నల్..

### - ప్రత్యేక దేశాల జాబితాలో చేరిన భారత్

మొదటిపేజీ తరువాయి..

పర్యావరణ హితమైన, సుస్థిర రవాణా దిశగా భారత రైల్వే ఒక చరిత్రాత్మక ముందడుగు వేసింది. దేశంలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీతో నడిచే రైలును ప్రవేశపెట్టేందుకు ఆమోదం తెలిపింది. ఉత్తర రైల్వే పరిధిలోని జింద్–సోనిపట్ మార్గంలో 10 బోగీలతో కూడిన ఈ హైడ్రోజన్ రైలును నడపనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ నేడు ఒక ప్రకటనలో వెల్లడించింది. త్వరలోనే ప్రారంభం కానున్న ఈ రైలు గంటకు 75 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణిస్తుంది. దీనికోసం 1,200 కిలోవాట్ల సామర్థ్యం గల హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ ప్రొపల్షన్ వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. ఈ టెక్నాలజీలో హైడ్రోజన్‌ను ఉపయోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తారు. ఈ ప్రక్రియలో కేవలం నీటి ఆవిరి మాత్రమే వెలువడుతుంది. దీంతో సంప్రదాయ ఇంధనాలతో పోలిస్తే కాలుష్యం పూర్తిగా ఉండదు. ఈ చొరవతో హైడ్రోజన్ టెక్నాలజీని రైల్వే రంగంలో పరీక్షిస్తున్న జర్మనీ, జపాన్, చైనా, అమెరికా వంటి అతికొద్ది దేశాల సరసన భారత్ చేరింది. హర్యానాలోని జింద్–సోనిపట్ మార్గాన్ని ఈ పైలట్ ప్రాజెక్టు కోసం ఎంపిక చేశారు. రైలుకు అవసరమైన హైడ్రోజన్ ఇంధనాన్ని నింపేందుకు జింద్‌లో స్వదేశీ పరిజ్ఞానంతో రీఫ్యూయలింగ్, నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో కంప్రెస్డ్ హైడ్రోజన్ గ్యాస్ నిల్వ, పంపిణీ కోసం పెట్రోలియం అండ్ ఎక్స్‌ప్లోజివ్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (పీఈఎస్ఓ) నుంచి అవసరమైన లైసెన్సు కూడా లభించింది.

## ఐపీఎల్ 2026

## సన్‌రైజర్స్ కథ ముగిసింది..

### - ఎలిమినేటర్‌లో రాజస్థాన్ ఘనవిజయం!



మొదటిపేజీ తరువాయి..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రస్థానం ముగిసింది. బుధవారం చండీగఢ్‌లో జరిగిన కీలకమైన ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 47 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడిన విధ్వంసకర ఇన్నింగ్స్‌కు, ఆ తర్వాత రాజస్థాన్ బౌలర్ల క్రమశిక్షణతో కూడిన ప్రదర్శన తోడవడంతో సన్‌రైజర్స్ ఫైనల్ ఆశలు గల్లంతయ్యాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న సన్‌రైజర్స్ నిర్ణయం పూర్తిగా బెడిసికొట్టింది. రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఆరంభం నుంచే హైదరాబాద్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 29 బంతుల్లో 5 ఫోర్లు, 12 సిక్సర్లతో 97 పరుగులు చేసి పెను విధ్వంసం సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలోనే ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డును తృటిలో చేజార్చుకున్నాడు. అతని దూకుడుతో రాజస్థాన్ 8 ఓవర్లకే 125 పరుగులు చేసింది. ఆ తర్వాత వచ్చిన ధ్రువ్ జురెల్ (21 బంతుల్లో 50) కూడా మెరుపు అర్ధశతకంతో రాణించడంతో రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 243 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారీ లక్ష్య ఛేదనకు దిగిన సన్‌రైజర్స్ ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. రాజస్థాన్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ పవర్‌ప్లేలోనే తన పదును చూపించాడు. అభిషేక్ శర్మ (0), ట్రావిస్ హెడ్ (17), ఇషాన్ కిషన్ (33) వంటి కీలక బ్యాటర్లను పెవిలియన్‌కు పంపి హైదరాబాద్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. జట్టును ఆదుకుంటాడనుకున్న హెన్రిచ్ క్లాసెన్ (18) కూడా విఫలమయ్యాడు. నితీశ్ రెడ్డి (38), సలీల్ అరోరా (35) కాసేపు పోరాడినా ఫలితం లేకపోయింది. వరుసగా వికెట్లు కోల్పోవడంతో సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ 19.2 ఓవర్లలో 196 పరుగుల వద్ద ముగిసింది. దీంతో రాజస్థాన్ రాయల్స్ ఘన విజయం సాధించి క్వాలిఫయర్–2 మ్యాచ్ కు అర్హత సాధించింది. ఈ నెల 29న జరిగే క్వాలిఫయర్–2 పోరులో రాజస్థాన్... గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది.



విజేత
రంగారెడ్డి
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

# పలువురిని పరామర్శించిన ప్రశాంత్ కుమార్ రెడ్డి



విజేత, ఇబ్రహీంపట్నం : బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) మంచాల మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బస్సు పుల్లారెడ్డి గుండె సంబంధిత సమస్యతో కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసి, ఆయనను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆగపల్లి గ్రామ శాఖ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రఘునందన్ కుమారుడు అనిరుధ్ ని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన భూపతి సువర్ణ స్వర్గస్తులైన విషయం తెలియగా ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పాత బస్టాండ్ వరకు బస్సులను నడపాలి

- ఆర్టీసీ అధికారులకి విజ్ఞప్తి చేసిన మున్సిపల్ పాలకవర్గం
- తక్షణమే బస్సులను పాత బస్టాండ్ వరకు పంపిస్తామన్న ఆర్టీసీ డిఎం



విజేత, ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ఎన్నికల ముందు నుండి ఇప్పటికీ నిర్మాణ దశలో ఉన్న రోడ్డు వల్ల ప్రజా ప్రయోజనార్థం ఉన్న ఆర్టీసీ బస్సులు మున్సిపాలిటీలోని పాత బస్టాండ్ కు రాక ప్రజల ఇబ్బందులను గుర్తించి బస్సులను పాత బస్టాండ్ వరకు నడపాలని, సమస్యలను వివరిస్తూ ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డియం సుజాత ప్రాంతీయ అధికారిని మున్సిపాలిటీ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ముత్యాల శ్యామల భాస్కర్ లు స్థానిక కౌన్సిలర్లతో పాటు కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై స్పందిస్తూ ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డియం సుజాత ప్రాంతీయ అధికారి తక్షణమే బస్సులను మున్సిపాలిటీలోని పాత బస్టాండ్ వరకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు బుగ్గ రాములు, గూడూరు గిరి, రాంబాబు, మడుపు శివ సాయి, కొత్త గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా మునగపాటి నవీన్



విజేత మహేశ్వరం : మహేశ్వరం మండల సర్పంచ్ సభ్యుల ప్రత్యేక సమావేశం మండల పరిధిలోని అమీర్పేట గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని 18 గ్రామాల సర్పంచులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో మండల సర్పంచ్ల ఫోరం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచులు మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,ని ఏకగ్రీవంగా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన సర్పంచులందరూ ముక్తకంఠంతో నవీన్, అభ్యర్థిత్వాన్ని ఆమోదించడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఎండి తండా సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్ ,ని ప్రధాన కార్యదర్శిగా నాగారం సర్పంచ్ బండారి లింగంముదిరాజ్,ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ఆధ్యాంతం ఉల్లాసపరితమైన వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, తో పాటు అమీర్పేట్ సర్పంచ్ పోతుల మల్లమ్మ, నాగారం సర్పంచ్ బండారి లింగంముదిరాజ్, గట్టుపల్లి సర్పంచ్ ఎర్ర శంకరయ్య, ఆకన్పల్లి సర్పంచ్ కాట్రవ జ్యోతి కుమార్, దిలావర్ గూడా సర్పంచ్ సభావాత్ శత్రు నాయక్, మంజుల అభిబుల్లా సర్పంచ్ శ్రీ జగదీష్ కుమార్, కల్వకోల్ సర్పంచ్ ఉండాలి లక్ష్మమ్మ, కేసి తండా సర్పంచ్ శ్రీమతి సుజాత మోతిలాల్ నాయక్, మాణిక్యమ్మ కూడా సర్పంచ్ జిన్నేపల్లి పద్మకృష్ణ, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ కాట్రావత్ భామిని దేవుల నాయక్, పోరండ్ల సర్పంచ్ జయమ్మ కృష్ణయ్య, సిరిగిరి పురం సర్పంచ్ కృష్ణవేణి శ్రీనివాస్, ఎండి తండా సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్, దుబ్బచెర్ల సర్పంచ్ ఏరువా లిల్లీ మేరీ సిల్వరెడ్డి హాజరైనారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంబోతు రాజు నాయక్, సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్, పి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు శ్రీ థామస్ రెడ్డి , మహేశ్వరం ఉపసర్పంచ్ జోరల రమేష్ , మహేశ్వరం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్,ని సన్మానించరు .

# మెప్మా పట్టణ స్థాయి సమాఖ్య సమావేశం

**- పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ గురించి మహిళలకు అవగాహన**





విజేత, ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ వై.సుదర్శన్ సమక్షంలో మెప్మా పట్టణ స్థాయి సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ గురించి మహిళలకు అవగాహన కల్పించడంతో పాటు వివిధ మహిళ అభివృద్ధి పథకాలు గురించి తెలియచేశారు. మహిళా తోడ్పాటుకు, స్వయం సహకార సంఘాల అభివృద్ధికి కోరకు టీఎల్ఎఫ్ ఎన్నికలను నిర్వహించి, అధ్యక్షురాలు కె.శ్రీలత, కార్యదర్శి ఆర్.సుజాత, కోశాధికారి టి.నాగమణి ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ టేకుల సుదర్శన్ రెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్, టిఎంసి, ఆర్.పి లు, ఎస్.ఎహ్.జి మహిళలు పాల్గొన్నారు.

# పెద్దింటి చంద్రయ్య గారి చిత్రపటానికి నివాళులు అర్పించిన డా. కొప్పుల రాజశేఖర్ రెడ్డి



విజేత,వికారాబాద్ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వికారాబాద్ అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దింటి నవీన్ కుమార్ తండ్రి కీర్తిశేషులు పెద్దింటి చంద్రయ్య వర్ధంతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్, బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రయ్య ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు వారి ఆశీస్సులు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు సదానంద్ రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి, అమరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**




విజేత , వికారాబాద్ ప్రతినిధి : బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లాలోని ముస్లింగ సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రార్థనలు సజావుగా సాగేందుకు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు పండుగ రోజున ఈద్గాలు, మసీదుల వద్ద తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎస్పీ సూచించారు.జిల్లాలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తి లేదా వస్తువును గమనించినా జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలాంటి సమాచారం ఏదైనా తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, డయల్ 100ని సంప్రదించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాచిగూడ రైల్వే స్టేషన్ లో ఉన్న రైల్వే మ్యూజియం తరలింపు




విజేత, హైదరాబాద్ క్రైమ్ : రాష్ట్రము లొనే పేరు ప్రాకృతలు గాంచిన రైల్వే స్టేషన్ లలో కాచిగూడ రైల్వే స్టేషన్ ఒకటి. ఇక్కడ రైల్వే శాఖ ఏర్పాటు చేసిన రైల్వే మ్యూజియం కు ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ ఏర్పాటు చేసిన మ్యూజియం లో అతి పురాతనమైన రైల్వే కు సంబందించిన సిగ్నల్ పరికరాలు, ట్రాక్ సరి చేయడానికి వాడిన పని ముట్లు, సిగ్నల్ కొరకు వాడిన లాంతర్లు పలు స్టేషన్ ల పూర్తి వివరాలు తెలిపే పట్టి కలు ఉండేవి. వీటిని చూడటానికి రైల్వే ప్రయాణికులు మరియు పలు పాట శాలల విద్యార్థిని, విద్యార్థులు వచ్చే వారు కానీ ఇపుడు వాటిని చూసే వీలు లేకుండా మ్యూజియం ను చర్లపల్లి కి తరలించి దాని స్థానం లో ఒక ప్రయివేట్ సంస్థ కు హోటల్ కోసం లీజూకు ఇచ్చినట్లు తెలిసింది. అతి పురాతనమైన హెరిటేజ్ మ్యూజియం తీసి వేయడం ఎంత వరకు సబబు అని పలువురు ఆవేదన వ్యక్తం చెస్తున్నారు.

విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్,
ములుగు, భూపాలపల్లి, జనగాం

# తాటి చెట్టు పడి గీత కార్మికుడికి గాయాలు

## - ఎక్స్‌గ్రేషియా అందించాలని కార్మికుల విజ్ఞప్తి



విజేత, పరకాల : హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండి రమేష్(38) కల్లు గీత వృత్తిలో భాగంగా మంగళవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న సమయం లో ఈదురు గాలులు రావడం తో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో అతని కాలు విరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే స్థానికులు అతడిని పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.నిరుపేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు రమేష్‌కు ప్రభు త్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని గీత కార్మికులు కోరారు. కుటుంబ పోషణ మొత్తం రమేష్‌పైనే ఆధారపడి ఉందని, ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను విధుల నుండి తొలగించడం దారుణం..

## - మొగుళ్ళపల్లి టీఆర్పీ మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్..



విజేత, మొగుళ్లపల్లి : వడ్లు, మక్కలు కొనట్లేదని రైతుల సమస్యలను ప్రస్తావించినందుకు జగిత్యాల డిపో ఆర్టిసి డ్రైవరు అశోక్‌ను ఉద్యోగం నుండి తీసేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల టిఆర్పి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ ప్రభుత్వంపై మండిపడ్డాడు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందనిప్రజల తరఫున మాట్లాడితే ఇదేనా మీ సమాధానం? ప్రశ్నించిన వారి గొంతు నొక్కడం ద్వారా ప్రజా సమస్యలు మాయమవుతాయా? అని ఆయన ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని ఆయన సస్పెన్షను వెనుకకు తీసుకొని ఆయన జాబును అతనికి ఇవ్వాలని లేకపోతే టి ఆర్ పి పార్టీ తరఫున రాస్తో రోకలు ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కేసు నమోదు చేయాలి



విజేత, చిట్యాల : జయశంకర్ భూపాలాపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో హనుమాన్ టెంపుల్ ఎదురుగా గోదాముసు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి ఎనిమిది గుంటల భూమిని కాపాడాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ భూమిని గోదామును సందర్శించడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ 160 సర్వే నెంబర్ గల భూమి ఎనిమిది గంటల భూమిని కొంతమంది వ్యక్తులు కబ్జా చేసుకుని ఈ భూమి మాది అంటూ ఉన్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ చిట్యాల తహసిల్దారు సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని అక్రమంగా ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేస్తున్నామని రైతులకు రానున్న వర్షాకాల సీజన్లో ధాన్యాన్ని నిల్వజేయడం కోసం గోదాములు సరిపోవడం లేదు గోదాములను పునర్ నిర్మాణం చేసే విధంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గోదాములను నిర్మించి రైతులకు అందుబాటులో తేవాలని కబ్జాయినా భూమిని కాపాడాలని నిర్లక్ష్యం వహిస్తే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని వారు తెలియ చేశారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే..



విజేత, శాయంపేట : శాయంపేట మండలంలోని పెద్దకొడేపాక గ్రామంలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో అబ్బు జనార్ధన్ రెడ్డి, అబ్బు రాజిరెడ్డి, అబ్బు మాల్రెడ్డి చెందిన ఇళ్లు, వరి గడ్డి, వ్యవసాయ పనిముట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు మరియు అధికారులను సూచించారు. అలాగే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎమ్మార్వో ,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వాలి మంత్రి సీతక్కను కలిసిన సిపిఐ-ఏఐటీయూసీ నాయకులు



విజేత, నల్లబెల్లి : రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య సిబ్బందిగా పనిచేస్తున్న వారికి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, మల్టీపర్పస్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలను అమలు చేయాలని సిపిఐ–ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సంఘం (ఏఐటీయూసీ) నాయకులు మొకళ్లపెల్లిలో పంచాయతీరాజ్ మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బందికి కనీస వేతనాలతో పాటు పీఎఫ్, బీమా తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి అన్ని హక్కులు అమలు చేయాలని తెలిపారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సీతక్క చెప్పినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు జన్ను సుదర్శన్, అధ్యక్షుడు మామిడిపల్లి సంపత్, ఉపాధ్యక్షుడు అంబిరాజు, కోశాధికారి మామిడిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి మృతిచెందిన తిప్పారపు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



విజేత, రేగొండ : జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలం లింగాల గ్రామంలో మంగళవారం తిప్పారపు నాగరాజు అనే వ్యవసాయ కూలీ వ్యవసాయ పనుల నిమిత్తం పొలం దగ్గరకి వెళ్లి పని చేస్తుండగా పిడుగు పడి ప్రమాద వశాత్తు మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు★ వారి ఇంటికి వెళ్లి నాగరాజు మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరం. నాగరాజు కుటుంబానికి ప్రభుత్వం నుండి సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు గోస బీజేపీ భరోసా రైతన్నల సమస్యలపై బిజెపి ఆరా





విజేత, గణపురం : గణపురం మండలం బిజెపి తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో జిల్లా అధ్యక్షులుఏడునుతుల నిషిధర్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన"రైతు గోస – బీజేపీ భరోసా" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఎంపీలు ఈటల రాజేందర్,రఘునందన్ రావు,ఎమ్మెల్యేలుకాటిపెల్లి వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి,రామారావు పటేల్,ఎమ్మెల్సీ అంజి రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవపురం లక్ష్మీ నర్సయ్య,ఉపాధ్యక్షులు రాగిడి తిరుపతి రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి బద్దం మైపాల్ రెడ్డి హాజరయ్యారు.రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, బీజేపీ కార్యకర్తలతో కలిసి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన నాయకులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.రైతులతో ముఖాముఖి మాట్లాడిన నాయకులకురైతన్నలు తమ గోడును వివరించారు.అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులపైతీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుండటం,సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం, వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోవడం,సకాలంలో చెల్లింపులు జరగక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాలను రైతులు నాయకుల దృష్టికితీసుకువచ్చారు. రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించినధాన్యాన్నిఅమ్ముకునేందుకు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరించడం వల్ల తెలంగాణ వ్యాప్తంగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు తీవ్ర గందరగోళానికి గురయ్యాయని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గోదాములు, తాగునీరు, నీడ, సరైన రవాణా సౌకర్యాలు వంటి కనీస వసతులు కూడా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలు పడితే ధాన్యం పూర్తిగా తడిసి రైతులు లక్షల్లో నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా సకాలంలో డబ్బులు చెల్లించక రైతాంగాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత పూర్తిగా లోపించిందని, రైతులకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్రంగావిమర్శించారు.తెలంగాణ రైతాంగానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. రైతుల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు బీజేపీ పోరాటం ఆగదని హెచ్చరించారు.రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తుందని, రైతాంగ హక్కుల కోసం ప్రతి స్థాయిలో పోరాటం కొనసాగిస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విజేత
కరీంనగర్
కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

## బిజిగిరి షరీఫ్ దర్గాను సందర్శించిన సీపీ గౌష్ ఆలం

### - బక్రీద్ భద్రతా ఏర్పాట్లపై సమీక్ష



విజేత కరీంనగర్ : జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బిజిగిరి షరీఫ్ దర్గాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం బుధవారంసందర్శించారు. దర్గాకు చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులుv ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం, రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని దర్గా పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను సీపీ స్వయంగా పరిశీలించారు. పండుగ రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు పలు సూచనలు చేశారు. దర్గా ప్రాంగణంలో ఉన్న సీసీ కెమెరాలను, వాటి పనితీరును నిశితంగా పరిశీలించిన ఆయన, భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని ఆదేశించారు. పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీపీ గౌష్ ఆలం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు రామకృష్ణ వెంకట్ స్థానిక పోలీస్ అధికారులు, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం..

### - చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ గౌష్ ఆలం



విజేత కరీంనగర్ : జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం బుధవారంఆకస్మికంగా తనిఖీ చేశారు. నాగంపేట, కోరపల్లి గ్రామ శివార్లలో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాలను సందర్శించిన ఆయన, అక్కడ రికార్డులను పరిశీలించి భద్రతా చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అక్రమ రవాణా జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. చట్టాన్ని అతిక్రమించి అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, బాధ్యతాయుతంగా పనిచేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, వెంకట్ స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షం బాధితులకు అండగా సర్పంచ్




విజేత ఇల్లంతకుంట : మండలంలోని పత్తికుంటపల్లి గ్రామంలో మంగళవారం కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా పలువురు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. భారీ గాలులకు కొన్ని ఇళ్ల పైకప్పులు కొట్టుకుపోవడంతో బాధిత కుటుంబాలు నిరాశ్రయులుగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న పత్తికుంటపల్లి సర్పంచ్ జుట్టు శేఖర్ మానవత్వం చాటుతూ తన స్వంత ఖర్చులతో బాధిత కుటుంబాలకు సహాయం అందించారు. బుధవారం గ్రామంలోని 5 నిరాశ్రయ కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం బ్యాగ్‌తో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జుట్టు శేఖర్ మాట్లాడుతూ, అకాల వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాధితులు ధైర్యంగా ఉండాలని సూచించారు, గ్రామంలో లోని పేదవారికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.సర్పంచ్ చేసిన సహాయానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మనోహర్ రెడ్డి,వార్డు సభ్యులు రాజమణి ,అభిలాష్,రవి,పూజనరేష్,పావని,భారతి,గ్రామ సెక్రటరీ సాయి సుధ,పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య అంతుచిక్కని మిస్టరీ



విజేత, కరీంనగర్ : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ లో హారిక 23 అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది రామడుగు మండలం రంగసాయి పల్లకి చెందిన హారిక కు ఏడాదిన్నర క్రితం జుట్టు శంకర్ తో వివాహం జరిగింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆత్మహత్యకు దారి తీసిన కారణాలపై ఇంకా స్పష్టత రావలసి ఉంది

## సొమ్ము కోసం ఘోరం భర్తను హత్య చేయించిన భార్య



విజేత, కరీంనగర్ : మంచిర్యాల జిల్లాలో భార్య తన వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్త పేరున ఉన్న రూపాయలు రెండు కోట్ల బీమా సొమ్మును కాజేయడానికి ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించిన ఘటన కలకలం రేపింది హాజీపూర్ మండలం గుడి పేట కు చెందిన సాయికుమార్ 45 సంవత్సరాలు ఈనెల 22న బైక్ పై వెళుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించినట్లు మొదట భావించారు అయితే కుమార్ తల్లి లక్ష్మి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఈ మృతి వెనుక భార్యా హస్తము ఉందని వెలుగులోకి తెచ్చారు

## బండి సంజయ్ మేడిపల్లి సత్యం చేతుల మీదుగా 30 కిలోమీటర్ల రోడ్డు శంకుస్థాపన



విజేత కరీంనగర్ : కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలో ఆర్నకొండ నుండి మల్యాల ఎక్స్ రోడ్ వరకు 30 కిలోమీటర్ల డబుల్ రోడ్డు నిర్మాణానికి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఈ రోడ్డు గ్రామాల అభివృద్ధికి రవాణా సౌకర్యం ఎంత ముఖ్యమో తెలియజేసింది ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ శ్రీనివాస్ సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి డిప్యూటీ మేయర్ సునీల్ రావు పాల్గొన్నారు

## కరీంనగర్లో మరోసారి ఈడి దాడులు




విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్, హైదరాబాద్లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈడి సోదాలు కొనసాగుతున్నాయి ఇసుక గ్రానైట్ వ్యాపారులకు చెందిన ఎనిమిది చోట్ల నాలుగు కంపెనీల కార్యాలయాలు పిల్లలు ఏడి అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు కోట్ల రూపాయలు దారి మళ్ళించారని ఆపదనులపై ఈ దాడులు జరుగుతున్నట్లు సమాచారం ఈ వ్యవహారంపై వీడి లోతుగా విచారణ జరుపుతోంది.

## తీవ్ర వడగాలులు ఆరెంజ్ అలర్ట్



విజేత కరీంనగర్ : తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ బుధవారం కీలక హెచ్చరికలు జారీ చేసింది కరీంనగర్ పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి ములుగు భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాలో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది

## దుబ్బ పల్లి లో ఈతవనం దగ్ధం

### - ఉపాధి కోల్పోయిన గీత కార్మికులు



విజేత కరీంనగర్ : బోయిన్పల్లి మండలం వరద వెల్లి పరిధిలోని దుబ్బపల్లి ఆమ్లెట్ విలేజ్లో ఈతవనం అగ్ని ప్రమాదంలో కాలిపోయింది ఈ ఘటనతో స్థానిక గీతా కార్మికులు ఉపాధి కోల్పోయి ఆందోళన చెందుతున్నారు దీనిపై ఎక్స్చేంజ్ శాఖ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని బోయిన్పల్లి మండలం గౌడ సంఘం అధ్యక్షులు బొంగేని అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు సంఘ సభ్యులు తెలంగాణ వార్డు సభ్యులు పాల్గొన్నారు

## హుస్నాబాద్ ఇంజనీరింగ్ కాలేజ్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



విజేత కరీంనగర్ : శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ హుస్నాబాద్ లో నూతన విద్య సంవత్సరం ప్రారంభం సందర్భంగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ సెక్రటేరియట్ లో కాలేజ్ పోస్టర్ విడుదల చేశారు ఈ సంవత్సరం నూతన భవనాలు బాలబాలికలకు ప్రత్యేక అధునాతన వసతి గృహ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి అనుభాగ్యులైన అధ్యాపకులచే ఉచిత సాంకేతిక విద్యను అందించనున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఎంసెట్ కౌన్సిలింగ్ లో ఎస్ యు సి ఈ కోడును ఎంచుకొని సీటు పొందవచ్చునని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ రిజిస్టర్ ఆచార్య పి సతీష్ కుమార్ ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు





విజేత కరీంనగర్ : రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ధర్మానికి ప్రతీకగా భక్తికి నిలువెత్తు రూపంగా అంచలంచలమైన సేవా భావానికి ఆదర్శంగా నిలిచిన ఆంజనేయ స్వామి వారి కృప రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు ప్రజల సుఖశాంతులు రాష్ట్ర అభివృద్ధి రైతాంగానికి సమృద్ధి కలగాలని స్వామివారిని వేడుకున్నారు హనుమంతుని భక్తి బలం నిస్వార్థ సేవ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవలో మరింత నిబంధనతో ముందుకు సాగుతామని తెలిపారు

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

## మోడీ-బీజేపీ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజల బ్రతుకులు భారంగా మారాయి

**- సీపీఐ నేత దండు ఆదినారాయణ**



విజేత, సత్తుపల్లి : కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న పేదలు, మధ్యతరగతి ప్రజల జీవనం భారంగా మారిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విమర్శించారు. సత్తుపల్లి మండలంలోని రామానగరంలో నిర్వహించిన సీపీఐ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయని అన్నారు. ధరల పెరుగుదల కారణంగా పేదలు, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని పేర్కొన్నారు.జీఎస్టీ పేరుతో కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై భారాల మీద భారాలు మోపుతోందని, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తోందని ఆరోపించారు. దేశభక్తి, ధర్మం పేరుతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం, వాస్తవానికి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు.దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతూ యువతకు పెద్ద సవాల్‌గా మారిందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కొరతతో యువత తీవ్ర ఆందోళనకు గురవుతోందని అన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, ఎరువులు మరియు వ్యవసాయ ఖర్చులు పెరగడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మరోవైపు వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు తగిన పనులు లేక జీవనోపాధి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మిక వర్గం మొత్తం ఆర్థిక అస్థిరతతో జీవిస్తోందని అన్నారు.మోడీ ప్రభుత్వం దేశ సంపదను ప్రజల సంక్షేమం కోసం కాకుండా కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం వినియోగిస్తోందని ఆరోపించిన దండు ఆదినారాయణ, కేంద్ర ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాలకుర్తి వీరయ్య, దండు జగన్, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, సాయి, కొండయ్య, రవీంద్ర, షడ్రక్కు ప్రభాకర్ పాల్గొన్నారు.

## చదువే పేదరికానికి శాశ్వత పరిష్కారం..

**- రాష్ట్ర టాపర్‌ను అభినందించిన ఏసీపీ వసుంధర యాదవ్ ఐపిఎస్**



విజేత, సత్తుపల్లి : చదువుకు విలువ ఇస్తే భవిష్యత్తు అందంగా ఆవిష్కరించబడుతుంది. విద్యే విజయానికి మార్గం. కష్టపడి చదివితేనే జీవితంలో గొప్ప విజయాలు సాధించగలం అని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ (ఐపీఎస్) పేర్కొన్నారు.తెలంగాణ పాలీసెట్–2026 ప్రవేశ పరీక్షలో 120కి 120 మార్కులు సాధించి రాష్ట్ర ప్రథమ స్థానం పొందిన సత్తుపల్లి పట్టణానికి చెందిన విశ్వశాంతి విద్యాలయం విద్యార్థి ఎం.డి. మహబూబ్ అర్ఫాజ్ అలీని బుధవారం ఏసీపీ వసుంధర యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "పది తరాల పేదరికాన్ని ఒకే ఒక్క తరంలో పోగొట్టగల శక్తి చదువుకే ఉంది. విద్య మనిషిని సాధారణ స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చుతుంది. విద్యతో పేదవాడు కూడా ధనవంతుడు కాగలడు" అని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, సమయపాలన, క్రమశిక్షణతో చదువుకుంటే జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు.పాలీసెట్‌లో అర్ఫాజ్ అలీ సాధించిన అసాధారణ విజయం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొంటూ, అతని కృషి, పట్టుదల, అంకితభావాన్ని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం యాజమాన్య ప్రతినిధులు పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, విద్యార్థి తండ్రి అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి సాధించిన ఈ ఘనత పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం..

**- పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రజలపై భారమే: సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్**




విజేత, సత్తుపల్లి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు హరిత సెస్ ఛార్జీలను భారీగా పెంచి ప్రజలపై అదనపు భారం మోపడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు విమర్శించారు. బుధవారం సత్తుపల్లిలో పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, పెట్రోలియం శాఖ మంత్రుల దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సామాన్య, మధ్యతరగతి, పేద ప్రజలపై భారాలు మోపుతోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పన్నులు, ధరల పెంపులతో ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు.ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేపడుతున్న యుద్ధ పరిస్థితులను సాకుగా చూపుతూ ఇంధన ధరలను పెంచడం ప్రజావ్యతిరేక చర్యలో భాగమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ తదితర ధరలను పెంచడం సమంజసం కాదన్నారు.ప్రజలపై భారాలు మోపే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, లేనిపక్షంలో ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గోకినేపల్లి లలిత, బీరెల్లి లాజర్, గంటా శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్, రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు ఒగ్గు నాగిరెడ్డి, పీవైఎల్ జిల్లా నాయకుడు అశోక్, పార్టీ మండల కార్యదర్శి తాటి రాజు, నాయకులు ఎస్‌కే ఆదం, నడికుదురు భాస్కరరావు, సున్నం కృష్ణ, కుంటా కృష్ణ, మారుతి శ్రీనివాసరావు, దుర్గ, చెల్లమ్మ, రంగమ్మ, రమణ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం డీసీసీ కార్యాలయంలో ఘనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 62వ వర్ధంతి

- **నివాళులర్పించిన ఉప ముఖ్యమంత్రి భట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి**
- **నెహ్రూ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాలని నేతల పిలుపు**



విజేత, సత్తుపల్లి : భారతదేశ తొలి ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాణ శిల్పి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 62వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని నెహ్రూ జీవిత విశేషాలు, దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు, స్వాతంత్ర్యం అనంతరం భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహానేతల్లో నెహ్రూ అగ్రగణ్యుడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు దేశంలో పారిశ్రామిక, వ్యవసాయ, విద్యా, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన పునాదులు వేశారని తెలిపారు. దేశంలో అనేక భారీ పరిశ్రమలు, ఆనకట్టలు, విద్యా సంస్థలు, పరిశోధనా కేంద్రాల ఏర్పాటుకు నెహ్రూ తీసుకున్న చర్యలు భారత ప్రగతికి దోహదపడ్డాయని కొనియాడారు.భారతదేశాన్ని ప్రపంచ వేదికపై గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టడంలో నెహ్రూ పాత్ర ఎంతో కీలకమని వారు అన్నారు. శాంతి, సామరస్యం, లౌకికవాదం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఆయన జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు. నేటి యువత నెహ్రూ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.నెహ్రూ చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో ప్రజలకు సేవలందిస్తోందని నాయకులు పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో నెహ్రూ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాల సాధన ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నెహ్రూకు రెండు నిమిషాల మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ నాయకులు, కార్యకర్తలు ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## సత్తుపల్లి ఏరియా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి..

**- స్ట్రక్చర్ కమిటీలో ఐఎన్టీయూసీ డిమాండ్**



విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి ఏరియా పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐఎన్టీయూసీ నాయకులు యాజమాన్యాన్ని కోరారు. బుధవారం సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఉద్యోగుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, సాంకేతిక సిబ్బంది సర్దుబాటు తదితర అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.సమావేశంలో ఉద్యోగులు నివసిస్తున్న కాలనీల్లో భద్రతా పరమైన సమస్యలను దృష్టిలో ఉంచుకొని కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచడంతో పాటు కాలనీ చుట్టూ సమగ్ర లైటింగ్ ఏర్పాటు చేయాలని ఐఎన్టీయూసీ నాయకులు కోరారు. అలాగే జేవీఆర్ ఓసీలో నూతన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి ఉత్పాదకతను పెంచాలని సూచించారు. ఐఈడీ స్టడీ ప్రకారం సత్తుపల్లి ఏరియాలో అవసరమైన మెకానికల్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్లను సర్దుబాటు చేయాలని, జేవీఆర్ సీహెచ్‌పీ సైలో బంకర్ లిఫ్టులకు మరమ్మతులు చేపట్టి సిబ్బంది పనితీరుకు అనుకూల పరిస్థితులు కల్పించాలని కోరారు.డిస్పెన్సరీలో గైనకాలజిస్ట్ వైద్యుడిని నియమించడం, ఉద్యోగుల కోసం పార్కింగ్ షెల్టర్, ఆర్వో వాటర్ ప్లాంట్, విశ్రాంతి హాల్ ఏర్పాటు చేయాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా డిస్పెన్సరీని అన్ని వసతులతో కూడిన ఆధునిక ఏరియా హాస్పిటల్‌గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాతినిధ్య సంఘం నాయకులు ప్రస్తావించిన అంశాలపై స్పందించిన జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని పేర్కొన్న ఆయన, ఇప్పటివరకు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో అందించిన సహకారాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఉద్యోగులను కోరారు.ఈ సమావేశంలో ఎస్ఓ టు జీఎం బొల్లం శ్రీనివాస్, ఏజీఎం (సివిల్) రామకృష్ణ, పర్సనల్ ఆఫీసర్ తిరుపతి, జేవీఆర్ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ, ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డీజీఎం సోమశేఖర్, మేనేజర్లు రాజేశ్వరరావు, రామకృష్ణ, సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్, సివిల్ ఇంజనీర్ రవికుమార్, ఏసీఎంఓ నరసింహారావు, సివిల్ అధికారులు నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఐఎన్టీయూసీ ప్రతినిధి సంఘం నాయకులు క్రాంతికుమార్, రాజేందర్, వెంకటేశ్వర్లు కూడా సమావేశంలో హాజరయ్యారు.

విజేత
మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

# శ్రీ మద్భాగవత సప్తాహ మహోత్సవ కరపత్రికను పులిమామిడి రాజుకు అందజేయుట



విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపేట పట్టణంలో శ్రీమద్భాగవత సప్తాహ మహోత్సవాలు స్థానిక శ్రీ మాణిక్ ప్రభు మందిరంలో మే 31వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు శ్రీ మద్భాగవత సప్తాహ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నట్లు మందిర భక్త బృందం ఒక ప్రకటనలో తెలిపింది. సర్వతోముఖి మహాయోగి శ్రీ సద్గురు బాలమార్తాండ మహారాజ్ గారి దివ్య మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. ఇట్టి కార్యక్రమాలు శోభాయాత్రతో ప్రారంభమవుతాయన్నారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ముఖ్య అతిథులుగా కరపత్రికను అందజేసి ఆహ్వానించారు.ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు అనగా మే31 (ఆదివారం) ఉదయం 8:00 గంటలకు శ్రీ మద్భాగవత పురాణ గ్రంథం మరియు శ్రీ భాగావత్ శ్రీమన్ శ్రీ భక్త సురేష్ గారి భవ్య శోభాయాత్ర నిర్వహించబడుతుంది.రోజువారీ కార్యక్రమాల వివరాలు (మే 31 నుండి జూన్ 6 వరకు):ఉదయం 9:00 నుండి 10:00 వరకు: పూజా నిర్వహణ మరియు గీతా జ్ఞాన తరంగిణి వారిచే 'శ్రీ మద్భగవద్గీత' పారాయణము.ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 వరకు: శ్రీ మద్భాగవత ప్రవచనము.మధ్యాహ్నం 12:30 గంటలకు: ప్రసాద వినియోగము (తీర్థ ప్రసాదాలు)సాయంత్రం 4:30 నుండి 5:00 వరకు: భజన – నామస్మరణ సాయంత్రం 5:00 నుండి రాత్రి 7:00 వరకు: శ్రీ మద్భాగవత ప్రవచనము.రాత్రి 7:00 నుండి 9:00 వరకు: భజన మరియు నివేదన. మానవ జన్మ సార్థకతకు, మోక్ష సాధనకు శ్రీ మద్భాగవత పురాణ శ్రవణం ఎంతో విశిష్టమైనదని నిర్వాహకులు పేర్కొన్నారు. కావున సదాశివపేట మరియు పరిసర ప్రాంతాల భక్తులు, సద్గురు బంధువులు అందరూ ఈ ఆధ్యాత్మిక సత్కార్యంలో పాల్గొని, ప్రవచనాలు విని, భగవత్ ప్రసాదాన్ని స్వీకరించి తరించాల్సిందిగా పులిమామిడి రాజు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో యం.మనోహర్, సుధాకర్ రెడ్డి, పండాల జగదీశ్వర్ పంతులు, కుల్బగూర్ విజయకుమార్ చిదానందం, వాదోని చంద్రశేఖర్, విజయ్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా





విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపేట పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో పట్టణ సమాఖ్య మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ను టీజీఐఐసి చైర్మన్ టి. నిర్మలారెడ్డి ప్రారంభించడం జరిగినది. నిర్మల రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు ఉన్నతికి ఎన్నో ప్రయోజనకరమైన పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది ముఖ్యంగా ఉచిత బస్సు ప్రయాణం పెట్రోల్ బంకులు స్థాపన వడ్ల కొనుగోలు మహిళా శక్తి బజార్ మొదలైనవి అలానే వడ్డీ లేని రుణాలకు గాను బ్యాంకులోను ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పరిమితిని పెంచడం జరిగినది. కోటి మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ఎన్నో ప్రయోజనాలను ప్రభుత్వం సమకూర్చుతుంది. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కౌన్సిలర్స్ కోఆప్షన్స్ సభ్యులు, టిఎంసి, సీఓలు, ఆర్పీలు, ఓబిలు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఏడుపాయల వనదుర్గాదేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే రోహిత్ రావు దంపతులు - పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం





విజేత,పాపన్నపేట : ఏడుపాయల శ్రీ వనదుర్గాభవానీ మాత అమ్మవారిని బుధవారం సాయంత్రం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దంపతులు దర్శించుకుని ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, సిబ్బంది ఎమ్మెల్యే రోహిత్ రావు కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఆలయ గర్భాలయంలో వనదుర్గాదేవి అమ్మవారికి ఎమ్మెల్యే రోహిత్ రావు దంపతులు కుంకుమార్చన, విశేషాలంకరణ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాల మధ్య ఎమ్మెల్యే రోహిత్ రావు కు అమ్మవారి అనుగ్రహఆశీస్సులను అందజేస్తూ, తీర్థ ప్రసాదాలను అందించారు. ఆలయ మర్యాదలతో ఏడుపాయల ఆలయ జూనియర్ సహాయకులు పి మధుసూదన్ రెడ్డి, సూర్య శ్రీనివాస్ లు ఎమ్మెల్యే రోహిత్ రావు దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపేట నరేందర్ గౌడ్, మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతిరాజ్, కౌన్సిలర్ తొడుపునూరి శివరామకృష్ణ, నాయకులు బొజ్జ పవన్, కరచర్ల భరత్ గౌడ్, సిరాజ్, నీరడి వెంకటేశం, మూశెట్టి కిష్టయ్య, ఎండీ కలీమ్, పంతులు భూమయ్య,ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, సూర్య శ్రీనివాస్, మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎమ్మెల్యే అనుచరులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి వేళాయె.. ధాన్యం పోదాయే...శివంపేట మండలంలో రైతన్న పరిస్థితి





విజేత, శివంపేట. వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రైతు పండించిన వారి పంట మాత్రం శివంపేట మండలంలో ఎక్కడికక్కడే నిలిచిపోయింది. ఓవైపు గాలులు వర్షాలు పడుతుంటే ప్రభుత్వం మాత్రం, హడావుడి తప్ప రైతన్న పండించిన వరి పంటను మాత్రం కొనడంలో వెనకంజ వేస్తుంది. శివంపేట మండలంలో వివిధ గ్రామాలలో ధాన్యం ఇంకా రోడ్లపై నే ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ధాన్యాన్ని త్వరగా కొనాలని శివంపేట మండలంలోని వివిధ గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# సదాశివపేటలో నూతనంగా ఆధునిక 93 లక్షలతో వీధి దీపాలు



విజేత, సంగారెడ్డి ప్రతినిధి : బుధవారం గాంధీ చౌక్ వద్ద TUFIDC నిధుల నుండి చేపట్టబోయే పని " కోహీర్ బేస్ నుండి దుర్గమ్మ దేవాలయం మరియు ఆత్మకూర్ గౌని నుండి సిద్దాపూర్ గౌని వరకు నూతన ఆధునిక వీధి దీపాల ఏర్పాటు – రూ.93.00 లక్షలు" కిగాను TGIIC చైర్ పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి గారిచే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి తదనంతరం సిద్దాపూర్ ఈద్గా వద్ద కాంపౌండ్ వాల్ పనులు మరియు బక్రీద్ పండుగకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాలకు గాను శ్రీయుత చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు, పట్టణ ముఖ్య నాయకులు, మున్సిపల్ కమిషనర్ మరియు పురపాలక సిబ్బంది హాజరు కావడం జరిగింది

# ఇందిర మహిళ శక్తి భవనంపనులను ప్రారంభించిన - నిర్మల జగ్గారెడ్డి



విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపేట మండలంలోని మాలపాడు గ్రామంలో ఇందిరా మహిళాశక్తి భవనం పనులను టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం డ్వాక్రా రుణాలను 5 లక్షల నుండి పది లక్షల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సంతోష్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు యశ్వంత రావు, రవికుమార్, కాంగ్రెస్ నాయకులు మధు, చారి, గోపాల్ నర్సింలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నాగరాజుగౌడ్ గ్రామ సెక్రెటరీ మహిళా సమైక్య సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో భాగంగా మండల సమైక్య ప్రత్యేక సమావేశం పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి



విజేత, సంగారెడ్డి ప్రతినిధి : బుధవారం రోజున సదాశివపేట మండల సమైక్య కార్యాలయం నందు ప్రజా పాలనలో భాగంగా మండల సమైక్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో గత సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు చేపట్టిన కార్యక్రమాల పైన చర్చించడం జరిగింది అలాగే మహిళా శక్తి క్రింద అమలవుతున్న కార్యక్రమాలు rtc బస్సు మరియు జీవనోపాదులు ప్రణాళికలు పెట్రోల్ బంక్ జెండర్ కార్యక్రమాలు మొదలైన అంశాల గురించి చర్చించడం జరిగింది.నిర్మల జగ్గారెడ్డి TGIIC చైర్మన్ రామ్ రెడ్డి CDC చైర్మన్ గారు సిద్దన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు , శ్రీనివాస్ మండల అధ్యక్షులు వివిధ వివిధ గ్రామాల సర్పంచులు హాజరు కావడం జరిగింది.ఈ సమావేశమునకు 40 గ్రామ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు మరియు ఏపీఎం శ్రీనివాస్ సీసీలు శేఖర్ లాలూ సింగ్ నర్సింలు ప్రభు కుమార్ అనిత మైపాల్ రెడ్డి వీణ

విజేత
నల్గొండ
నల్గొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి

# అంగన్వాడి కేంద్రంలో మహిళా వారోత్సవాలు



విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో మహిళా వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ తునికి సులోచన మాట్లాడుతూ గర్భిణీలకు రక్త పరీక్షలు, ఎనీమియా గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళా వారోత్సవాలను ఈనెల 25 నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వంటల కాంపిటీషన్ నిర్వహించి తల్లులకు పౌష్టికాహారాల విలువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శ్యామల, భాగ్యలక్ష్మి , ఏఎన్ఎం సంధ్యారాణి ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

**- ఎబివిపి ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ కో కన్వీనర్ యలమల గోపీచంద్**




విజేత, దేవరకొండ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి అనంతరం ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర విద్యా విధానంపై ప్రెస్ నోట్ ఇవ్వడం జరిగింది. నీళ్లు నిధులు నియామకాల కోసం ఆనాడు ప్రత్యేక తెలంగాణ కొరకు ఎంతోమంది విద్యార్థులు బలిదానాలు అర్పించి విద్యార్థుల భవిష్యత్తు కోసం కోరుకున్న ప్రత్యేక తెలంగాణ లో చూసుకున్నట్లయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యను పూర్తిగా గాలికి వదిలేసింది ఎబివిపి రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు బ్రాండ్ల పేరిట ఫీజు నియంత్రణ చట్టాన్ని తుంగలో తొక్కుతూ నర్సరీ విద్యార్థులకు లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నారని పుస్తకాలు యూనిఫాం ల పేరిట ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల నుండి ఫీజు దోపిడీకి పాలు పడుతున్నారని, బస్సు సౌకర్యం పేరిట అడ్డదారిన వేలు రూపాయలను వసూళ్లు చేస్తున్నారని, ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో, వసతి గృహాలు మాత్రం అరకొర వసతులు, సౌకర్యాలతో నరక కూపాల్లా ఉన్నాయి అని మరో రెండు వారాల్లో పాఠశాలలు పునః ప్రారంభం కాబోతున్న ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఇచ్చే పాఠ్య పుస్తకాల ఊసు అసలే లేదని, రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతూ రోజు రోజుకు విద్యార్థుల సంఖ్య పడిపోతుంటే మరో వైపు ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా విస్తరించి విద్యను వ్యాపారం చేస్తున్నాయి

# ధాన్యాన్ని వేగవంతంగా రవాణా చేయాలి - కలెక్టర్



విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి, తుర్కపల్లి గ్రామాల్లో గల ఐకెపి పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వేగవంతంగా రవాణా చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి. అన్నారు మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ,ఇంకా ఎంత ధాన్యం నిలువలో ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎటువంటి ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజుకు తూకం వేసిన ధాన్యానికి అనుగుణంగా సరిపడ లారీలను అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను ప్రశ్నించారు. ప్రతిరోజు కనీసం నాలుగు లేదా ఐదు లారీల వరకు ధాన్యాన్ని కాంట వేసి మిల్లులకు పంపించాలని అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం నిలువలు పేరుకు పోకుండా నిరంతరం రవాణా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా తడిసిన ధాన్యం ఉన్నా కూడా రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వ నిబంధన ప్రకారం కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు దాన్యం విక్రయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంపై కవర్లను కప్పి ఉంచాలని, త్వరగా లారీలను తెప్పించి రవాణా వేగవంతంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు నిర్వాహకులకు తగు సూచనలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి తహసిల్దార్ రవికుమార్ ,ఆర్ ఐ జహంగీర్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ,రైతులు పాల్గొన్నారు

# పోస్టల్ చార్జీలు రూ,50 వరకు చెల్లించనక్కరలేదు

## - బీపీఎల్ కార్డుదారులకు సమాచారం ఉచితం

- **ఆర్టిఐ ఏ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్**



డా,, కొర్ర. కిషన్ నాయక్
RTIAS రాష్ట్ర అధ్యక్షులు
ఫోన్ నెం 9885122005

విజేత, దేవరకొండ : దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న బీపీఎల్ కార్డుదారులు ఎన్ని పేజీల సమాచారాన్నైనా ఉచితంగా పొందవచ్చు. చాలా మంది సహ చట్టం ప్రజా సమాచార అధికారులు దరఖాస్తు రుసుం మాత్రమే బీపీఎల్ కార్డుదారులకు ఉచితం, ఇచ్చే సమాచారం పేజీకి రూ.2 చొప్పున చెల్లించి తీసుకోవాల్సిందేనంటూ హుకుం జారీ చేస్తున్నారు. ఈ చర్యలు నిబంధ నలకు విరుద్ధం. అయితే బీపీఎల్ కార్డుదారులు దరఖాస్తురుసుంతోపాటు ఎటువంటి రుసుం చెల్లించకుండా కోరిన సమాచారాన్ని కూడా ఉచితంగా పొందవచ్చు. దరఖాస్తుదారుకు పంపే సమాచారం నిమిత్తం రూ. 50ల వరకు పోస్టల్ చార్జీలను అధికార యంత్రాంగం భరించాలి. అయితే పోస్టల్ ఛార్జీలు రూ. 50 దాటితే ఆ అదనపు రుసుంను మాత్రం దరఖాస్తుదారు చెల్లించాలి. ఈ విషయం సమాచార హక్కు చట్టం-2005 నిబంధనలు 2012లో స్పష్టంగా ఉంది. అదే విషయాన్ని ధ్రువీకరిస్తూ కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, ప్రజా సమస్యలు ఫించన్ల మంత్రిత్వ శాఖ కూడా 31-7-2012 తేదీన ఉత్తర్వు జారీ చేసింది. గతంలో ఇదే శాఖ బీపీఎల్ కార్డుదారులు సమాచారం కాపీల కోసం రుసుం, పోస్టల్ ఛార్జీలను చెల్లించనక్కరలేదని పేర్కొంటూ ఆఫీసు మెమోరాండం (నెంబర్ 12/9/2009-ఐఆర్ తేది : 24-5-2010) జారీ చేసింది కూడా ! కాగా బీపీఎల్ కార్డుదారులకు సమాచారం ఉచితమని సహ చట్టంలోని సెక్షన్ 7 (5) కూడా చెబుతుంది.ఈ నేపథ్యంలో రెండు కేసుల్లో (ఫైలు నెంబర్లు సీఐసీ/ ఎస్ఎం/ ఏ/ 2011/ 001689 తేది :19-9-2012, 2/22/2/2012/000795 తేది 11-12-2012) కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన తీర్పులు బీపీఎల్ కార్డుదారులకు అండగా నిలిచాయని చెప్పవచ్చు. బీపీఎల్ కార్డుదారులకు ఉచితంగా సమాచారం అందించాలన్న ప్రభుత్వ ఆశయానికి వక్రభాష్యాలు చెప్పి దరఖాస్తుదారుల్ని తిప్పలు పెట్టిన అధికారులకు

# రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వ విప్



విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య అన్నారు మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం కు దాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉంచిన ధాన్యం తడవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్ వెంటనే కొనుగోలు కేంద్రానికి చేరుకొని రైతులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎలాంటి అధైర్యానికి గురి కావద్దని ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని భరోసాని ఇచ్చారు. అకాల వర్షాల వల్ల రైతులు ఎన్నో కష్టాలు పడుతున్నారని, రైతు శ్రమ వృధా కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. దాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా వెంటనే అదనపు లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు నూతనంగా వంగపల్లి గోదాములో దాన్యం నిల్వ చేసేందుకు వెసులుబాటు కల్పించడం జరిగిందని లారీ కాంట్రాక్టర్లతో మాట్లాడి బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాల్లో ఉన్న ధాన్యాన్ని అదనపు లారీలతో లోడు చేసి వంగపల్లి గోదాంలో ఆన్ లోడ్ చేయవలసిందిగా తెలిపారు. రైతులు రోజులు తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి రాకూడదని ధాన్యం త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేసినట్టు తెలిపారు .రైతుల ధాన్యం కొనుగోలు ప్రక్రియలో గోదాం వద్ద అన్లోడ్ విషయంలో ఏ అధికారి, ఏ కాంట్రాక్టు నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని అన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యం విషయంలో కూడా రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు .ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వ విప్పుకు తమ సమస్యలను వివరించగా వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులు నష్టపోకుండా అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచులు సోముల వెంకటేశం, భూక్య రాజారాం నాయక్, ధరావత్ రమేష్ ,నాయక్ బానోతు బుల్లి వీరన్న, నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్ ,దేవరుప్పల ఐలయ్య, రామగోని వెంకటేష్ గౌడ్, రైతులు పాల్గొన్నారు

# మహిళా వారోత్సవాల్లో మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం



విజేత, మహేశ్వరం : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలో మే 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం మండల సమాఖ్య ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్ఈఆర్పి, కార్యక్రమాలపై ఏపీఎం,సంతోష్ కుమార్ సమీక్ష నిర్వహించారు. మండల సమాఖ్య ప్రగతి నివేదికను చదివి వినిపించడంతో పాటు, ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్.ఎచ్.జి లు, బ్యాంకు రుణాలు, శ్రీనిధి రుణాలు, ఎం ఎఫ్ ఎం ఇ లోన్లు, మైక్రో ఎంటర్ప్రైజెస్, వ్యక్తిగత ఉపాధి కార్యక్రమాల లక్ష్యాలపై చర్చించి మండల స్థాయి ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ శారదమ్మ,మహిళలపై పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణకు సంబంధించిన పిఓఎస్హెచ్ చట్టం గురించి అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు మరియు మహిళా ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణం కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, సీసీలు పాల్గొన్నారు.

# మిల్లుల వద్ద వరిధాన్యం అన్‌లోడింగ్‌లో ఆలస్యం వద్దు..!

## - జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



విజేత మామడ : జిల్లాలో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సోన్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, ఐకేపీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.కేంద్రానికి వచ్చిన ధాన్యం పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, తేమ శాతానికి వచ్చి ఇంకా తూకం వేయాల్సిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు."నిర్ణీత తేమ శాతానికి రాగానే ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని, లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం వేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదని కలెక్టర్స్పష్టం చేశారు.అంతకుముందు కలెక్టర్ జాఫ్రాపూర్ గ్రామంలోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వస్తున్న ధాన్యం లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మిల్లుల వద్ద వేచి ఉన్న లారీల వివరాలు, అన్‌లోడింగ్ వేగంపై అధికారులను ఆరా తీశారు. రానున్న రోజుల్లో వాతావరణ మార్పులు, వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం అన్‌లోడింగ్‌లో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచి ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు స్పష్టం చేశారు. పౌరసరఫరాలు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని రైస్ మిల్లులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను వెంటవెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, తహసిల్దార్లు సంతోష్,శ్రీనివాస్, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్ ఉద్యోగ పేరుతో మోసం



విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి : మెడికల్ కాలేజ్ లో ఉద్యోగం వస్తుందన్న ఆశతో డబ్బులు ఇచ్చి మోసపోయామని, న్యాయం చేయాలని బాధితులు రాథోడ్ వికాస్ శివకృష్ణ అన్నారు. ఫేక్ ఆర్డర్ కాపీలతో మోసపోయిన ఇద్దరు బాధితులు బుధవారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడారు. నిరుద్యోగంతో బాధపడుతున్న మాకు రాజేందర్ అనే ఏజెంట్ మెడికల్ కాలేజీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మా కుటుంబానికి హామీ ఇచ్చారన్నారు. ఆఫీస్ సబర్డేంట్, రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఉన్నాయని రూ.2 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. దీంతో మెడికల్ కాలేజీలో ఉద్యోగం వస్తుందన్న ఆశతో, ఏజెంట్ రాజేందర్ కు మోసపోయి రూ .2 లక్షల డబ్బులు ఇచ్చామని పేర్కొన్నారు. డబ్బులు ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటికి ఎటువంటి ఉద్యోగంx ఇవ్వలేదన్నారు.గట్టిగా అడగడంతో.. మాకు అపాయింట్మెంట్ కాపీలు ఇచ్చారని తెలిపారు.వాటిని తీసుకొని, మెడికల్ కాలేజీకి వెళ్లడంతో ... వారు ఇక్కడ ఎటువంటి ఉద్యోగం లేదని అవి ఫేక్ ఆర్డర్ కాపీలని అక్కడి నుంచి పంపించేశారని తెలియజేశారు. అతనికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా లేపలేదు సమాధానం ఇవ్వలేదన్నారు. ఈ జిల్లాలో అతనికి డబ్బులు ఇచ్చి చాలా మంది మోసపోయారాని ,వారు భయానికి బయటకు రావడం లేదని,వారికి అధికారులు న్యాయం చేయాలని కోరారు.

# వడ్లు అమ్మి నెల అయినా

## తరలించని ధాన్యం.. రహదారిపై రైతుల రాస్తారోకో..



విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి : బుధవారం బాసర – జాతీయ రహదారిపై మండలంలోని తరోడ వద్ద చించాల,పిప్రి, వెంకటాపూర్, ముధ్గల్, సరస్వతి నగర్, తరోడ గ్రామాల రైతులు రాస్తారోకను చేపట్టారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్మి నెల రోజులు గడుస్తున్న లారీలు రాకపోవడంతో కల్లాల వద్దనే ఉండడం ఏమిటని ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడ్డారు. అధికారులు లారీల వెంటనే పంపించాలని రైతులు రహదారిపై భీష్మించి కూర్చున్నారు. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ సిఐ రవీందర్ నాయక్, ఎస్సై బిట్ల పెర్సిస్ రాస్తారోకో వద్దకు చేరుకొని రైతులను సముదాయించారు. దీంతో జిల్లా కలెక్టర్ వచ్చేంతవరకు రాస్తారోకోను విరమించేది లేదని రైతులు మొండికేశారు.ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ శ్రీలత, ఆర్ఐ సత్యనారాయణ పటేల్ చేరుకొని రైతులను సముదాయించారు. వెంటనే లారీలను పంపించి వడ్లను గోదాములకు తరలించాలని రైతులు రహదారిపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. మార్క్ఫెడ్ డిఎం కు తహసిల్దార్ ఫోన్ ద్వారా విషయాన్ని తెలియజేసింది. రైతులు నేరుగా ఫోన్ లో మాట్లాడి మధ్యాహ్నం వరకు లారీలను పంపిస్తే రాస్తారోకో విరమిస్తామన్నారు. తహసిల్దార్, మార్క్ఫెడ్ డిఎం లారీలు వస్తాయని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను రైతులు ఎట్టకేలకు విరమించారు. ఈ రాస్తారోకో సుమారు గంటపాటు చేయడంతో సుమారు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. సీఐ రవీందర్ నాయక్, ఎస్సై పోలీసులచే ట్రాఫిక్ ను నియంత్రించారు.ఈ రాస్తారోకోలో సర్పంచులు ఆరీఫొద్దిన్, సర్వేశ్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# అడ్డ యూత్ ఆధ్వర్యంలో ముజుగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాటర్ ప్యూరిఫైయర్ సౌకర్యం



నిర్మల్ జిల్లా ప్రతినిధి : నిర్మల్ రూరల్ మండల్ ముజేగి గ్రామ పంచాయతీ పరిధిలోని సభ్యుల ఆధ్వర్యంలో , పిఎసిఎస్ (PACS) చైర్మన్ రమణారెడ్డి ఆర్థిక సహకారంతో ఈ వాటర్ ప్యూరిఫైయర్‌ను ఆసుపత్రికి అందజేశారు.ఈ సందర్భంగా DR హారిక మాట్లాడుతూ.. వేసవి కాలంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు, వారి సహాయకులకు సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో అడ్డా యూత్ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమన్నారు. సమాజ సేవలో యువత ముందుండడం సంతోషకరమని, పేర్కొన్నారు. ఆసుపత్రి సిబ్బంది మరియు స్థానిక ప్రజలు రోగుల ఇబ్బందులను గుర్తించి ఉచితంగా వాటర్ ప్యూరిఫైయర్ అందించినందుకు అడ్డా యూత్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్డా యూత్ సభ్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్

# అకాల వర్షాలకు అన్నదాతకు గుండె కోత



విజేత లక్ష్మణ్ చందా : మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షం భారీ నష్టాన్ని మిగిల్చింది. ఒకవైపు ఈదురు గాలులు మరోవైపు వర్షం కారణంగా రైతులు ఆందోళనకు గురయ్యారు కల్లాలలో ఉన్న వడ్లు తడుస్తాయేమోనని పారీలు తీసుకొని వడ్లపై కప్పారు. మరోవైపు ఈదురు గాలితో కూడిన వర్షానికి విద్యుత్ తీగలు ఎక్కడికక్కడ తెగిపోవడం జరగడంతో విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు తెల్లవారుజామున మరమత్తులు చేయడం జరిగింది.

# మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 137 వర్ధంతి

## - మహేశ్వరంలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



విజేత, మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో భారత దేశం మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 137 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు, సుభాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ బొల్లు కుమార్ యాదవ్, తుమ్మలూరు గ్రామ ఉప సర్పంచ్ సంగారెడ్డి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్,ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడా రాకేష్ ముదిరాజ్ ,మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,14 వ వార్డ్ ఇన్చార్జ్ పుట్లగారి చందు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్,కర్రోళ్ల చందు ముదిరాజ్, మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు, సురేష్ నాయక్ , పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, వర్కల యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ సునీత ఆధ్య నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్, కొమురయ్య, మంత్రి బాల్రాజ్, శశికాంత్ రెడ్డి, లోకేష్ రెడ్డి, ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, మహేశ్వరం మండల మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్,సిరిగిరి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండలప్రధాన కార్యదర్శి గణేష్, గట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎర్ర యాదగిరి, మన్నాన్పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీశైలం, ఎన్ డి తండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దశరథ్ నాయక్, సేవియా నాయక్, హరి సింగ్, గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రవి నాయక్, బిచ్య నాయక్, శీను నాయక్, ఉప్పుగడ్డ నాయకులు వినోద్ నాయక్, తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

విజేత
నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

# నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం

- న్యాక్ ద్వారా శిక్షణ
  - ఉపాధి కల్పన కార్యక్రమం
- సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు విరివిగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నేష్నల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ద్వారా ఎలక్ట్రిషియన్, ప్లంబర్, మేసన్, టైలరింగ్ ట్రేడ్లలో మూడు నెలల శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడుతోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలల శిక్షణ కాలానికి గాను రూ. 18,000 రుసుము ఉండగా, జిల్లా యంత్రాంగం తరపున 50 శాతం రాయితీని కల్పిస్తామని అన్నారు. అభ్యర్థులు కేవలం రూ. 9000 రుసుము(నెలకు మూడు వేల చొప్పున) మాత్రమే చెల్లించి, పై ట్రేడ్ లలో శిక్షణ పొందవచ్చని సూచించారు. శిక్షణ కాలంలో అనుభవజ్ఞులైన ట్రైనర్లచే అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి కోసం ప్రాక్టికల్స్ తో పాటు థియరీలో నాణ్యమైన శిక్షణ అందించబడుతుందని అన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించబడతాయని కలెక్టర్ తెలిపారు. శిక్షణ సందర్భంగా ఉచిత యూనిఫామ్, ఉచిత స్టేషనరీ, అధునాతన, సాంకేతికతతో కూడిన యంత్ర పరికరాలతో ప్రాక్టికల్ ట్రైనింగ్, అనుభవజ్ఞులైన ఇన్స్ట్రక్టర్లచే సమర్థవంతమైన శిక్షణ, న్యాక్ ద్వారా గుర్తింపు పొందిన సర్టిఫికేట్ అందిచబడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపు కలిగిన న్యాక్ సంస్థ ద్వారా ఇదివరకు వివిధ ట్రేడ్లలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు పూర్తి స్థాయిలో 100 శాతం ఉపాధి అవకాశాలు కల్పించబడినాయని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. శిక్షణ తరగతులను న్యాక్ అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షణ జరుపుతారని, అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా కృషి చేస్తారని అన్నారు. పదవ తరగతి ఆ పై విద్యార్హతలు కలిగి ఉండి, 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ప్రస్తుతం ఎలక్ట్రిషియన్, ప్లంబర్, మేసన్, టైలరింగ్ ట్రేడ్లలో మూడు నెలల శిక్షణ పొందేందుకు అర్హులని సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు 2026 జూన్ 09వ తేదీ లోపు నిజామాబాద్ కలెక్టరేట్ సమీపంలో గల న్యాక్ కేంద్రంలో నేరుగా దరఖాస్తులను అందించవచ్చని అన్నారు. వివరాలకు న్యాక్ కేంద్రం సహాయ సంచాలకులు లింబాద్రి, సెల్ నెంబర్: 9296507557 ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు





విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బక్రీద్ వేడుకను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ప్రజలు గురువారం నాటి వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# మహేశ్వరం లో హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు



విజేత మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఫార్మాసిటీ వద్దు ఫ్యూచర్ సిటీ ముద్దు అని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,కి ఆదేశానుసారం ఫ్యూచర్ సిటీ పేరు మారుస్తామని అనుచిత వ్యాఖ్యలు చేసిన హరీష్ రావు, దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు, సుభాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ బొల్లు కుమార్ యాదవ్, తుమ్మలూరు గ్రామ ఉపసర్పంచ్ సంగారెడ్డి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్,ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడా రాకేష్ ముదిరాజ్ ,మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,14 వ వార్డ్ ఇన్చార్జ్ పుట్లగారి చందు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్,కర్రోళ్ల చందు ముదిరాజ్, మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు, సురేష్ నాయక్ , పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, వర్కల యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ సునీత ఆధ్య నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్, కొమురయ్య, మంత్రి బాల్రాజ్, శశికాంత్ రెడ్డి, లోకేష్ రెడ్డి, ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, మహేశ్వరం మండల మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్ సిరిగిరి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండలప్రధాన కార్యదర్శి గణేష్, గట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎర్ర యాదగిరి, మన్సాన్పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీశైలం, ఎన్ డి తండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దశరథ్ నాయక్, సేవియా నాయక్, హరి సింగ్, గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రవి నాయక్, బిచ్య నాయక్, శీను నాయక్, ఉప్పుగడ్డ నాయకులు వినోద్ నాయక్, తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

# రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## - ధాన్యం అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశం



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని సాయి రాజలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్లును కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల లోడ్ల ధాన్యం వచ్చింది, వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లు ఆవరణలో ధాన్యం లోడ్లతో కూడిన లారీలు నిలిచి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఎక్కువ సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని, అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని వెంటదివెంట దిగుమతి చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. లేనిపక్షంలో ఆరుబయట, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. అన్ లోడింగ్ లో జాప్యానికి తావులేకుండా పర్యవేక్షణ జరపాలని, రోజువారీగా తనకు నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, రైస్ మిల్లుల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# వరి అవశేషాలను కాల్చవద్దు - నేలలోనే కుళ్లబెట్టి భూసారాన్ని పెంచండి

## రైతులకు మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్ సూచన







విజేత, ఏర్గట్ల : మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన కానగర్తి గంగారాం అనే రైతు వారి పొలంలో వరి గడ్డిని నేలలో కలియద్దున్నడం పాటిస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈరోజు ఆ రైతు పొలం సందర్శించిన సందర్భంగా వారిని అభినందిస్తూ తోటి రైతులకు మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్ పలు సూచనలు చేశారు. రాబోయే పంటల దిగుబడులు, నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా రైతులు వరి కోత అనంతరం పొలాలలో మిగిలే గడ్డి, తొట్లను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలిపారు.వరి మిగులు అవశేషాలను కాల్చడం వల్లన నేలలోని ఉపయోగకర సూక్ష్మజీవులు నశిస్తాయని,భూసారం తగ్గిగాలిలో కాలుష్యం పెరుగుతుంది పర్యావరణానికి హాని కలుగుతుందనీ తద్వారాతదుపరి పంటల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతుంది ఆయన అన్నారు.అందువల్ల రైతులు వరి గడ్డిని పొలంలోనే కుళ్లబెట్టి సేంద్రియ ఎరువుగా మార్చుకోవాలని సూచించారు. వరి అవశేషాలను త్వరగా కుళ్లబెట్టే విధానంలో భాగంగావరి గడ్డిని చిన్న ముక్కలుగా చాప్ చేయాలనీపశువుల ఎరువు మిశ్రమం లేదా జీవామృతం పిచికారీ చేయాలనీ అవసరమైన తేమ ఉండేలా నీరు ఇవ్వాలనీ 15–20 రోజుల వ్యవధిలో కలియబెట్టాలనీ సూచించారు.ఈ విధానం ద్వారా భూమిలో సేంద్రియ కార్బన్ పెరుగుతుందనీ భూసారం మెరుగుపడిరసాయన ఎరువుల అవసరం తగ్గుతుందని పంట దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. రైతులు వరి గడ్డిని కాల్చకుండా భూమిలోనే వినియోగించి సుస్థిర వ్యవసాయానికి సహకరించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు. క్షేత్ర సందర్శనలో సాయి సచిన్, వ్యవసాయ విస్తరణాధికారి, అభ్యుదయ రైతు కానగర్తి గంగారాం పాల్గొన్నారు.

# శ్రీ మద్ది స్వామికి భారీ విరాళం



విజేత, జంగారెడ్డిగూడెం ప్రతినిధి : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం, గురవాయి గూడెం గ్రామంలో వేంచే సియున్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం వద్ద భక్తుల సౌకర్యార్థం 8 రూములతో శ్రీ రామ సదనం పేరుతో నిర్మించనున్న విశ్రాంతి భవనానికి జంగారెడ్డిగూడెం కు చెందిన అబ్బిన దత్తాత్రేయ, శ్రీమతి సత్యవతి, దంపతులు వారి కుమారుడు అబ్బిన సునీల్ కుమార్ కోడలు శ్రీమతి మనోరమ తరపున ఒక రూముకు అయ్యే ఖర్చు 9,99,999 రూపాయలు విరాళంగా అంద జేశారు. ఈ సందర్భంగా ధాత అబ్బిన దత్తాత్రేయ చెక్కు రూపములో శ్రీ స్వామి వారి దేవస్థానం అసిస్టెంట్ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి వారి చేతుల మీదుగా శ్రీ స్వామి వారికి విరాళం అందజేశారు.

# ఘనంగా జెట్టి గురునాథరావు జన్మదిన వేడుకలు




విజేత, జంగారెడ్డిగూడెం ప్రతినిధి : మచిలీపట్నం పార్లమెంటు పరిశీల కులు,వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు జన్మదిన వేడుకలు జంగారెడ్డిగూడెం లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేకును మండల అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర కుమార్ పట్టణ అధ్యక్షులు కర్పూరం గవరయ్య గుప్త తదితర నాయకులు కట్ చేసి ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం జంగారె డ్డిగూడెం పట్టణంలో 11 సెంటర్ల వద్ద మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పండ్లు, రొట్టెలు రోగులకు పంపిణీ చేశారు. మరియు సీతా మహాలక్ష్మి వృద్ధాశ్రమం వారికి నెలకు సరిపడా సరుకులు అందజేశారు.అమ్మ ప్రేమ స్వచ్ఛత స్వచ్ఛంద సేవ సంస్థకు చెందిన పిల్లలకు కొత్త బట్టలు, భోజనాలు పంపిణీ చేశారు.

# హైబ్రిడ్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు





విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : ఏలేశ్వరంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో ఎన్ కన్వెన్షన్ హాల్లో హైబ్రిడ్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమా వేశాలు ఘనంగా నిర్వ హించారు.మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు మరియు ఎంపీపీ,క్లస్టర్-1 ఇంచార్జి గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు,దివంగత వరుపుల రాజా చిత్రపటాలకు పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించారు.తదుపరి మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని బూత్ కమిటీ కన్వీనర్లు,కో-కన్వీనర్లు,తెలుగు దేశం పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు,అభిమానులు కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలవాలనే సంకల్పంతో "కూడు,గూడు,గుడ్డ" నినాదంతో అన్న నందమూరి తారకరామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు.అదే ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా పార్టీని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు.యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో పార్టీకి నూతన ఉత్సాహం వచ్చిందని,కార్యకర్తల్లో మరింత ఆత్మవి శ్వాసం పెరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ 2 ఇంచార్జి ధనేకుల భద్రరావు,కో కన్వీనర్లు బస్వా మహాలక్ష్మి ప్రసాద్,కోరుకొండ నూకరాజు,మండల తెలుగు యువత పెంటకోట శ్రీధర్,నాయకులు సూతి బూరయ్య,పసల సూరిబాబు,చిక్కాల లక్ష్మణరావు,బుద్ద సూర్య ప్రకాష్,బుద్ద ఈశ్వరరావు,సూతి వీర ప్రభాకర్,మైరాల కనకారావు,జిగటాపు సూరిబాబు,అరక రాజు,నూకతాటి ఈశ్వరుడు పాల్గొన్నార.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు

# జులై 3,4,5 తేదీలకు వాయిదా

**మే 28,29,30 తేదీల్లో కేంద్ర మోసపూరిత మద్దతు ధరలపై గ్రామ గ్రామాన నిరసనలు..**

**జూన్ 1న వర్జీనియా పొగాకు రైతుల చలో గుంటూరు..**

**అమెరికా, ఇండియా వాణిజ్య ఒప్పందం దేశ రైతాంగానికి గొడ్డలి పెట్టు..**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య విమర్శ..**



విజేత, ఏలూరు ప్రతినిధి: జూన్ 3,4,5 తేదీలలో ఏలూరులో జరప తలపెట్టిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలను ఎండలు తీవ్రత దృష్ట్యా జులై 3,4,5 తేదీలకు మార్పు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య ప్రకటించారు. రైతు సంఘం రాష్ట్ర మహాసభలు విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.బుధవారం ఏలూరు, పవరుపేట లోని అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్ష తన నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి.కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు తేదీల మార్పును అందరూ గమనించాలని విజ్ఞప్తి చేశారు. జులై 3, 4,5 తేదీలలో ఏలూరు లోని డీసీఎంఎస్ ఫంక్షన్ హాలులో ఈ మహా సభలు జరుగుతాయని చెప్పారు. రాష్ట్రవ్యా ప్తంగా అన్ని జిల్లాల నుండి ఎంపిక చేసిన 500 మంది రైతు ప్రతినిధులు మూడు రోజులు పాటు జరిగే మహాసభల్లో పాల్గొం టారని,3వ తేదీన రైతాంగ,ప్రజా ప్రదర్శన బహిరంగ సభ జరుగుతాయని, అఖిల భారత కిసాన్ సభ జాతీయ నాయకులు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొంటా రని వివరించారు.

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మోసపూరిత మద్దతు ధరలపై ఈనెల 28,29,30 తేదీల్లో గ్రామాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర విడుదల చేసిన మద్దతు ధరల ఆదేశాల కాపీలను దగ్ధం చేసి ఆందోళనలు చేపట్టాలన్నారు. ఎరువులు,పెట్రోల్, డీజిల్ ధరలు దారుణంగా పెంచివేశారని, 20 శాతం సాగు ఖర్చులు పెంచి మద్దతు ధరలు మాత్రం ఒక శాతం నుండి 8 శాతం వరకే పెంచారని చెప్పారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. వర్జీనియా పొగాకు గిట్టుబాటు ధర రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు కొనుగోలు కంపెనీలు సిండికేట్ గా మారి పొగాకు రైతులను నిలువుగా దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. వర్జీనియా పొగాకు రైతుల సమస్యలపై జూన్ 1వ తేదీన గుంటూరు లోని పొగాకు బోర్డు కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్నామని,ఛలో గుంటూరు కార్యక్రమంలో పొగాకు రైతులు ఏలూరు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.అమెరికాతో భారత చేసుకున్న వాణిజ్య ఒప్పందం దేశ రైతాంగానికి గొడ్డలి పెట్టు అని కృష్ణయ్య విమర్శించారు. ఈ వాణిజ్య ఒప్పందం వలన వ్యవసాయరంగం మరింత తీవ్ర సంక్షోభం లోకి కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏటా 5 లక్షల కోట్ల రూపాయల దేశ సంపదను అమెరికా కొల్లగొట్టుకుని పోయేందుకే ఈ ఒప్పందం ఉపయోగపడు తుందన్నారు. దేశ రైతాంగం, ప్రజల ప్రయో జనాలను తాకట్టు పెట్టేలా కేంద్రం చేసుకుం టున్న ఒప్పందాన్ని అందరూ వ్యతిరేకించా లని పిలుపునిచ్చారు.

**ఆక్వా రంగాన్ని కాపాడాలి..**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షోభంలో కూరుకుపోతున్న ఆక్వారంగాన్ని కాపాడా లని కోరారు. రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 1.5 విద్యుత్ సబ్సిడీ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఆక్వా రైతులు చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటిం చారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు, జిల్లా ఉపా ధ్యక్షులు సిరిబత్తుల సీతారామయ్య, కోన శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు గుర్రం రాంబాబు, సున్నా వెంకట్రావు తదిత రులు పాల్గొన్నారు.

# ఏలూరు బస్టాండ్ పరిసరాలు విస్తృతంగా తనిఖీలు





విజేత, ఏలూరు ప్రతినిధి : మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఏపీ ఎస్ఆర్టీసీ ఏలూరు మెయిన్ బస్టాండ్ వద్ద ఈగల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో త్రీ టౌన్ పోలీసు లు మరియు డాగ్ స్క్వాడ్ సంయుక్తం గా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఏలూరు జిల్లా ఎస్పి ప్రతాప్ శివ కిషోర్,ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై మాదక ద్రవ్యాల నిర్మూలన మరియు ప్రజా భద్రత లో భాగంగా బుధవారం ఈ తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా బస్టాండ్ ప్రాంగణం, బస్ స్టాప్ ప్రాంతాలు మరియు పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్ ద్వారా క్షుణ్ణం గా పరిశీలిం చడం జరిగినది. అదేవిధంగా ప్రయాణికులకు డ్రగ్స్,మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటి నివారణ, సమా జంపై వాటి ప్రభావం మరియు అనుమా నాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందిం చాల్సిన అవసరంపై అవగా హన కల్పించారు.అలాగే మాదకద్రవ్యాలకు సంబంధించిన సమా చారం అందించేందుకు 1972 హెల్ప్‌లైన్ నంబర్ వినియోగించు కోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఏపీ ఎస్ ఆర్ టి సి డి పి టి ఓ ఎస్.కె షబ్నమ్ 3 టౌన్ సీఐ కోటేశ్వర రావు, ఈగల్ ఆర్ఎస్ఐ బి. ఉదయ భాస్కర్, నషా ముక్తి భారత్ అభియాన్ ఇన్‌చార్జ్ రామ్ కుమార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మినీ మహానాడు సందర్భంగా మెంటాడలో తెలుగు తమ్ముళ్ల సందడి





విజేత మెంటాడ: మండల కేంద్రమైన మెంటాడ లో బుధవారం నుండి మినీ మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకటరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మే 28 గురువారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వ విఖ్యాతి నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు సందర్భంగా మినీ మహానాడు ను తొలి రోజు బుధవారం తెలుగు తమ్ముళ్లు స్థానిక నాయకుడు రాయిపల్లి రవిశంకర్ ఉత్తేజంతో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ ఎన్ టి రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారం భించడం జరిగింది. అనంతరం మహానాడు ఆన్లైన్ చిత్రాలను చూపించి కార్యకర్తలను ఉత్తేజపరిచారు. పార్టీ అధ్యక్షులు చలుమూరి మాట్లాడుతూ పార్టీ నియమాలకు కట్టుబడి ప్రగతిని సాధించడమే మన తెలుగుదేశం పార్టీ ధ్యేయమని అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆయన నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# జేకేఆర్ ప్రింట్ ఎక్స్ ప్రెస్ స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు..



విజేత,భీమవరం; భీమవరం – పెద అమిరం వెస్ట్ బెర్రీ స్కూల్ రోడ్డులో జేకేఆర్ ప్రింట్ ఎక్స్ ప్రెస్ స్టూడియో ను బుధవారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. జిల్లాలోనే మొట్టమొదటి యువి ఫ్లాట్ బెడ్ ప్రింటింగ్ మిషన్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. స్టూడియో నిర్వహకులు జి కృష్ణంరాజు మాట్లాడుతూ వాల్ ఫ్లేమ్స్, క్లాక్ ఫ్లేమ్స్, మల్టి వాల్ పేపర్స్, కస్టమైజ్డ్ టైల్స్, పివిసి వుడ్ డీజన్, యువి గ్లాస్ ప్రింటింగ్, యువి టైల్స్ ఇలా మరెన్నో ప్రింటింగ్ సదుపాయం కలవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదల పాలిట వరం



విజేత, భీమవరం; సీఎం సహాయనిధి పేదల పాలిట వరమని, ప్రభుత్వం అందజేసే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం 58 మంది లబ్దిదారులకు రూ 25,63,245 ల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు అందించి మాట్లాడారు. గడిచిన 20 నెలల్లో భీమవరం నియోజక వర్గంలో ఇప్పటి వరకు 816 మందికి రూ 6,35,66,244 ల చెక్కులను అందించామన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా పేదలు, వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారికి మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోనే మహిళలకు ప్రాధాన్యత - శాప్ డైరెక్టర్ జగదీశ్వరి





విజేత . బుట్టాయగూడెం. పోలవరం మండలం కన్నాపురం రోడ్ ఎస్ ఎస్ ఎస్ కళ్యాణ మండపము నందు మహానాడు కార్యక్రమం ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు తెలుగుదేశం పార్టీలోనే అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం గాని , డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు పావలా వడ్డీ ద్వారా రుణాలు కల్పించడం వంటి పథకాలు స్త్రీల అభ్యుదయం కోసం , వారు ఆర్థికంగా బలపడడం కోసం తెలుగుదేశం పార్టీ తీసుకున్న చారిత్రక నిర్ణయాలలో ఒకటిగా నిలుస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళలు వంటగది ని దాటి నేటి స్వతంత్రంగా బయట ప్రపంచంలో స్వశక్తిగా నిలుస్తున్నారంటే ఆనాడు నందమూరి తారక రామారావు ఇచ్చిన ప్రేరణ అని జగదీశ్వరి తెలిపారు. కట్టెల పొయ్యలతో వంటగదిలో మగ్గిపోయే స్థితి నుండి ఈరోజు హాయిగా వంట చేసుకునే పరిస్థితి వచ్చిందంటే దానికి కారణం అయిన దీపం పథకం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతి చలవేనని జగదీశ్వరి అభిప్రాయపడ్డారు. మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా మరియు సామాజికంగా ముందు ఉంచడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఆమె వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పోలవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మంగినకొండ , పోలవరం నియోజకవర్గ వాణిజ్య విభాగ వాణిజ్య విభాగ అధ్యక్షులు గుబ్బ రాంబాబు , పాత పట్టిసీమ సర్పంచ్ సుబ్బారావు శ్రీరామ్మూర్తి , కోడి శ్రీను , వీరన్న , తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానాడు వేడుకలను ప్రారంభించిన తోట సీతారామలక్ష్మి...





విజేత, భీమవరం ; ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న హైబ్రిడ్ వర్చువల్ మహానాడు క్లస్టర్ సమావేశాలలో భాగంగా భీమవరం నియోజవర్గం 8వ క్లస్టర్ సమావేశాన్ని మాజీ ఎంపీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి తోట సీతా రామలక్ష్మీ ప్రారంభించి పట్టణంలోని 3 క్లస్టర్ సాహితీ ఫంక్షన్ హాల్, 4 క్లస్టర్ చాంబర్ ఆఫ్ కామర్స్ హాల్, 5 వ ఆదిలక్షి రజక కమ్యూనిటీ హాల్, 6వ క్లస్టర్ శ్రీకృష్ణదేవరాయ ఫంక్షన్ హాల్ ఏడో క్లస్టర్ ప్రానౌన్స్ ఫంక్షన్ హాల్ ఎన్నో క్లాస్టర్ ఎన్ని కళ్యాణ మండపం,9 క్లస్టర్ కొవ్వాడ అన్నవరం లో నిర్వహించిన క్లస్టర్ మహానాడు సమావేశాలలో హాజరయ్యారు. ముందుగా టిడిపి జెండా ఆవిష్కరించి టిడిపి వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించిన అనంతరం తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ నా తెలుగుదేశం నా బాధ్యత నినాదంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని టిడిపి నాయకులకు అందించి నూతన వరవడులతో రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి వర్చువల్ క్లస్టర్ సమావేశాలు నిర్వహించడం దేశ చరిత్రలోనే తొలి సారని మరి ఇటువంటి వ్యవస్థ మరే ఇతర రాజకీయ పార్టీలకు లేదన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ సమన్వయ అధ్యక్షులు, మంత్రి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా సమావేశాలు నిర్వహిస్తున్నారని భీమవరం నియోజకవర్గంలో మొత్తం 11 క్లస్టర్ల సమావేశాలను వీరవాసరం మండలంలో 1,2 క్లస్టర్స్, భీమవరం మండలంలో 9,10,11 మూడు క్లస్టర్లు, భీమవరం పట్టణంలో 3,4,5,6,7,8 ఆరు క్లస్టర్ల సమావేశాలలో టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్లు, యూనిట్లు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, కమిటీల నాయకులు పాల్గొని టిడిపి అధిష్టాన ప్రసంగాలను వీక్షిస్తూ వర్చువల్ ద్వారా సమావేశమై మహానాడు వేడుకలుగా వేడుకలలో పాల్గొంటున్నార న్నారు. స్థానిక పట్టణ హన్సి కళ్యాణమండపంలో నిర్వహించిన 8 వ క్లస్టర్ సమావేశంలో టిడిపి అధిష్టానం ముద్రించిన మహానాడు 2026 పుస్తకాన్ని ఆవిష్కరించి క్లస్టర్ కన్వీనర్ కొత్తూరు బాపిరాజు ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులను సన్మానించారు. నియోజకవర్గ పరిశీలకులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చెరుకూరి సాయిరామ్ మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ ఆధ్వర్యంలో 11 క్లస్టర్లలో విజయవంతంగా మహానాడు సమావేశాలు నిర్వహిస్తున్నామని రేపు అన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అనేక ప్రాంతాలలో జయంతి ఉత్సవాల అనంతరం తిరిగి ఉదయం 9 గంటలకు వర్చువల్ మహానాడు సమావేశంలో ప్రతి ఒక్కరు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాలలో డిఎన్ఆర్ కళాశాల అసోసియేషన్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ, నియోజకవర్గ మాజీ కన్వీనర్ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) ఏఎంసీ చైర్ పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు, మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ ముదునూరి సూర్యనారాయణరాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పితాని మోహన్, టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్థసారథి, టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు మామిడిశెట్టి ప్రసాద్, కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పులూరి చంద్రశేఖర్, ఎండి షబీనా, పామర్తి వెంకటరామయ్య చెరుకుపల్లి సంతోష్ కుమార్, నాగిడి తాతాజీ, క్లస్టర్ కన్వీనర్స్ యరకరాజు గోపాలకృష్ణరాజు పంజా తాతయ్య నాయుడు, వీరవల్లి చంద్రశేఖర్, కడలి వాసు, పాల శ్రీరామదాసు, గాదిరాజు నారాయణరాజు, ఎద్దు ఏసుపాదం, నేదినూరి గంగాధర్ తిలక్, మైలబత్తుల ఐజాక్ బాబు, పాపోలు ఏడుకొండలు, ఎండి ఆలీషా షాభు,, మెంటే కాశీ విశ్వేశ్వరరావు పామర్తి వెంకటరామయ్య, పడమట సోమేశ్వరరావు, పొత్తూరి బాపిరాజు, ఉప్పులూరి చంద్రశేఖర్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ కొయ్యలగడ్డ గణపతి కోళ్ల సీతారాం మద్దుల రాము చల్లబోయిన గోవింద్ మాజీ కౌన్సిలర్లు చెల్లబోయిన వెంకట సుబ్బారావు బొక్క చంద్రమోహన్ గూడూరి రామకృష్ణ విజ్జురోతు రాఘవలు గొంతెన శ్రీనివాస్ వెలూరి సుబ్రహ్మణ్యశర్మ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ ఉపాధ్యక్షురాలు ఎస్డి.నసీమ బేగం పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొలగాని రమేష్ ఉపాధ్యక్షుడు చెరుకు తిరుపతిరావు టిడిపి నాయకులు ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు గంధం రాధా గుల్లంకి శ్రీలక్షి ఎస్.కె రజియా బేగం అంబళ్ళ జోగేశ్వరి కొత్తపల్లి అప్పలరాజు మాస్టర్,టి విటి, వజ్జిపర్తి గురుమూర్తి తుమ్మిడి సుబ్బారావు అనపర్తి కృష్ణ ప్రసాద్ ములుగుర్తి శ్రీనివాస్ వీరమల్లు వెంకటరమణ బొక్క శ్రీనివాస్ పొట్రు రాంబాబు తలుపురి బాలయ్య సిరియాల నాగేశ్వరరావు క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు కో-కన్వీనర్లు టిడిపి కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



విజేత జీలుగుమిల్లి : సీఎం సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. బుధవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం 23 మంది లబ్ధిదారులకు సుమారు రూ.14.81 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక భరోసాగా మారిందన్నారు. పోలవరం నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# వేసవి సెలవుల ప్రతేక శిక్షణా కార్యక్రమాలలో భాగంగా కిషోరి బాలికలకు శారీరక వ్యాయామం పై అవగాహన సదస్సు



విజేత, భీమవరం ; భీమవరం రూరల్ కొవ్వాడ అంగ న్వాడీ కేంద్రం నందు కిషోరి బాలికల వేసవి సెలవుల ప్రతేక శిక్షణా కార్యక్ర మాలలో భాగంగా ఈ రోజు కిషోరీ బాలికలకు శారీరక వ్యాయామం ప్రాముఖ్యత గురించి పిల్లలకు వివరిం చడం జరిగింది మరియు పిల్లలతో వ్యాయామాలు కూడా చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భీమవరం ప్రాజెక్టు ఆఫీసర్ అయినటు వంటి లక్ష్మి కాంతం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ శారీరక వ్యాయామం చేయడం పట్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ ఇన్స్టిట్యూషనల్ కేర్ బి.నెహెమ్య మరియు సూపర్వై జర్,షాహిదా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

# పచ్చదనం పెంపు ప్రజల బాధ్యత : ప్రత్తిపాటి



విజేత చిలకలూరిపేట :

★ ప్రతి ఇంటి ముందు చెట్లు పెంచితే వాతావరణం ప్రశాంతంగా, ఆహ్లాదంగా ఉంటుంది

★ ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా పట్టణంలో మొక్కలు నాటిన ప్రత్తిపాటి

పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగానే ప్రభుత్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని. దానిలో భాగంగానే ఈ నెల 23 నుంచి జూన్ 16 వరకు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' చేపట్టిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. బుధవారం ఆయన పట్టణంలో స్థానిక మున్సిపల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో పాల్గొన్నారు. మునిసిపాలిటీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఇంటి ముందు ఒక మొక్కనాటి, దాన్ని పెంచాలని పట్టణంలోని కుటుంబాలకు తెలియచేశామని, పచ్చదనం పెంచడాన్ని ప్రజలు తమ బాధ్యతగా నిర్వర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. పచ్చనిచెట్లు ఉంటే వాతావరణం ప్రశాంతంగా, ఆహ్లాదంగా ఉంటుందని, ఎండల ప్రభావం నుంచి ప్రజలకు ఉపశమనం లభిస్తుందన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టీడీపీ నాయకులు తుబాటి శ్రీహరి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాములపాటి శివకుమారి, రాయని హరిత, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, టీడీపీ, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# న్యాయవాది మొజుజుద్దీన్ హత్యకు ఉపయోగించిన స్కార్పియో కారు లభ్యం



విజేత, ఇబ్రహీంపట్నం :– నగరంలో సంచలనం రేపిన ప్రముఖ న్యాయవాది మొజుజుద్దీన్ హత్య కేసులో హంతకులు ఉపయోగించిన స్కార్పియో కారు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని బై పాస్ రోడ్ లో గల రుచి బార్ వద్ద ఇబ్రహీంపట్నం పోలీసులకు స్కార్పియో కారు లభించింది. హంతకులు కారును ఇబ్రహీంపట్నంలోని రుచి బార్ వద్ద వదిలి వెళ్లినట్లు సమాచారం.న్యాయవాది మొయిజుద్దీన్ హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది, వక్ఫ్ బోర్డు ప్యానెల్ అడ్వకేట్ ఖాజా మొయిజుద్దీన్ ఇటీవల సంచలనం సృష్టించిన హత్యోదంతం ద్వారా వార్తల్లో నిలిచారు. భూ వివాదాలు, వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ కేసులకు సంబంధించి ఆయన ప్రత్యర్థులు పక్కా ప్లాన్ ప్రకారం ఆయన్ను హత్య చేశారు. ఈ కేసుకు సంబంధించి మొదట ఈ ఘటనను రోడ్డు ప్రమాదం (హిట్ అండ్ రన్)లా చిత్రీకరించాలని నిందితులు భావించారు.అనుమానం రాకుండా స్కార్పియో కారుతో ఢీకొట్టించి దారుణానికి ఒడిగట్టారు. ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్ పోలీసులు గోవాలో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇందులో వినయ్ అనే వ్యక్తి కారు నడిపినట్లు గుర్తించారు.స్థానిక భూములు, కబ్జాలకు సంబంధించిన వివాదాలే ఈ హత్యకు ప్రధాన కారణమని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘం కూడా కేసు నమోదు చేసింది. కేసును పోలీసులు దర్యాప్తు చేస్తుండగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





విజేత, మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ డివిజన్ పరిధిలోని ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీలో రూ.11 లక్షల 65 వేల వ్యయంతో, 110 మీటర్ల పొడవుతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉన్నాము. చేపడుతున్న పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఈ హరిని, ఏ ఈ సౌమ్య, వర్క్ ఇన్స్పెక్టర్ స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : స్థానిక శాసనసభ్యులు, ప్రభు త్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకుంటూ ఆపదలో ఉన్న ఒక కుటుంబానికి కొండంత అండగా నిలిచారు. పట్టణం లోని 12వ వార్డుకు చెందిన బొలిశెట్టి సుబ్బారావు ఇటీవల అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. బాధిత కుటుం బాన్ని పరామర్శించి వారికి నైతిక ధైర్యాన్ని అందించారు. ఆ కుటుంబానికి తక్షణ ఉపశమనం కలిగించేలా తన స్వంత నిధుల నుండి రూ. 50,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సుబ్బారావు భార్య వరలక్ష్మి కి అందజేశారు. కష్ట కాలంలో మానవత్వంతో స్పందించి, తమకు ఆర్థిక సాయం అందించి ఆదుకున్న బొలిశెట్టి శ్రీనివాస్ కు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజల సుఖదుఃఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వామిని అవుతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పునరు ద్ఘాటించారు. కార్యక్రమంలో ప్రముఖ నాయకులు నల్లగంచు రాంబాబు , పాలూరి వెంకటేశ్వ రావు పాల్గొన్నారు.

# సున్నిపెంటలో త్రాగునీటి సమస్యలపై అధికారుల మొద్దు నిద్ర కాంట్రాక్టర్ నిర్లక్ష్యం






విజేత, శ్రీశైలంప్రాజెక : సున్నిపెంటలో తాగునీటి కటకట.. అధికారుల మొద్దు నిద్ర వీడకుంటే మహా ఉద్యమం!పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ, సీపీఐ నిరసన;కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు నొప్పి తెలియకుండా రోజురోజుకూ పెంచుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా మరియు సున్నిపెంటలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. నాగిరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్మికులు యూనియన్ ఆఫీస్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి, ఇంధన ధరలు తగ్గించాలని ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. అధికారుల మొద్దు నిద్ర.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం:రెండు రాష్ట్రాలకు సాగునీరు తాగు నీరందించే శ్రీశైలం ప్రాజెక్టు పక్కనే ఉన్నా.. సున్నిపెంటలో 15 రోజులుగా చుక్క నీరు రాని దారుణ పరిస్థితి నెలకొందని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. నాగిరెడ్డి, సిపిఐ కార్యదర్శి పులి రాజు మండిపడ్డారు. ఇరిగేషన్, RWC అధికారులు నీటి సరఫరాను ఓ ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు అప్పజెప్పగా, అతని నిర్లక్ష్యం వల్ల సున్నిపెంట వాసులు దానికి మూల్యం అనుభవిస్తున్నారు. అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఇరిగేషన్ ఆఫీస్ వద్ద భారీ నిరసన చేపట్టి అధికారులకు వినతిపత్రం అందజేశారు. అధికారులకు తీవ్ర హెచ్చరిక : ఇరిగేషన్ అధికారులు వెంటనే మొద్దు నిద్ర వీడి, ప్రతిరోజూ సున్నిపెంట ప్రజలకు మంచినీరు అందేలా చూడాలని కె. నాగిరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలతో కలిసి ఫిల్టర్ హౌస్, సర్కిల్ ఆఫీస్ వద్ద భారీ ఎత్తున రాస్తారోకో, మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సోదరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలతో పోలీసులు స్నేహభావంతో మెలగాలి - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పోలీసులు ప్రజలతో స్నేహభావంతో మెలిగి మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. గ్రామీణ పోలీస్ సర్కిల్ కార్యాలయానికి ఆయన తన సొంత నిధులతో కొనుగోలు చేసిన బొలిరో వాహనాన్ని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ ఆస్మీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ పోలీస్ కార్యాలయం కూడా మిత్రుల సహకారంతో మరొక వాహనాన్ని అందజేస్తానని చెప్పారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న దృష్ట్యా దాతల సహకారంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వాహనాన్ని ప్రారంభించిన ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందజేస్తామ న్నారు. కార్యక్రమంలో డిఎస్పి విశ్వనాథ్, ఎమ్మార్వో రాజరాజేశ్వరి, పట్టణ సీఐ ఆది ప్రసాద్, రూరల్ సిఐ రవికుమార్, ఎస్సైలు రవికుమార్, స్వామి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీను, పుల్లా బాబి, వర్తనపల్లి కాశి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో జరుగుతున్న గృహ గణన నమోదు కార్యక్రమాన్ని మరో రెండు రోజుల్లో నూరు శాతం పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ



విజేత , భీమ వ ర ం; క లెక్ట రేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్, పుర పాలక సంఘాలు మరియు మండలాల వారీగా గృహ గణన నమోదు ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గృహ గణన నమోదు కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోపు పూర్తి చేయడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా డోర్ లాక్ గృహాలు, ఖాళీగా ఉన్న ఇళ్లను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇండస్ట్రియల్ కాలనీలు, పారిశ్రామిక సంస్థల పరిధిలోని నివాస గృహాలు ఎక్కడా మిస్ కాకుండా ప్రత్యేక దృష్టితో నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో చార్జ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎన్యుమరేటర్లు సమన్వయంతో పనిచేసి ప్రతి గృహాన్ని కవర్ చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రోజువారీ ప్రగతిని సమీక్షించాలని సూచించారు. ఎటువంటి పొరపాట్లు, లోపాలు లేకుండా గృహ గణన నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహిస్తున్న గృహ గణన నమోదు ప్రక్రియ భవిష్యత్ ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల చేరికలను నిర్దేశించిన లక్ష్యాల మేరకు నూరు శాతం సాధించాలి..

- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...



విజేత, భీమవరం ; కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా విద్యాశాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో "బడి పిలుస్తోంది" కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల లక్ష్య సాధనకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. గత సంవత్సరం కంటే కనీసం 10 శాతం అధికంగా విద్యార్థుల చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల చేరికలతో పాటు అభ్యాసన సామర్థ్యాన్ని కూడా పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాలు, పాఠ్య పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలపై తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల భారం మోస్తున్న తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న నాణ్యమైన సదుపాయాల గురించి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలు, మోడల్ ప్రైమరీ పాఠశాలలలో ఉన్న సౌకర్యాలు,విద్యా ప్రమాణాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో అవసరమైన సదుపాయాలు ఉన్నాయో లేదో పరిశీలించి, లేని పక్షంలో సంబంధిత పాఠశాలలకు నోటీసులు జారీ చేయాలని ఎంఈఓలను ఆదేశించారు."బడి పిలుస్తోంది" నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో 5 సంవత్సరాల పైబడిన పిల్లలలో కనీసం 55 శాతం మంది 1వ తరగతిలో చేరేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతి తరగతిలో అదనంగా 10 శాతం చేరికలు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. జిల్లాలో మార్చి 2026 ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలు 72 శాతం నుండి 78 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. మొత్తం 9,567 మంది ఉత్తీర్ణులలో 1,764 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించడం ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను ప్రతిబింబిస్తోందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, పీఎం శ్రీ సౌకర్యాలు, డిజిటల్ తరగతి గదులు, వృత్తి విద్య, స్కాలర్‌షిప్‌లు, క్రీడలు, కెరీర్ మార్గదర్శకత్వం వంటి అవకాశాలను ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈవో ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసీ పి.శ్యాంసుందర్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి ఆధునిక వైద్య సేవలు

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఖరీదైన లాప్రోస్కోపిక్ వైద్య విధానాన్ని పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలనే లక్ష్యంతో రూ.15లక్షలు విలువైన లాప్రోస్కోపిక్ పరికరాన్ని ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలుచేసి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి చేతుల మీదుగా బుధవారం ప్రభుత్వాసుపత్రికి అందజేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళవల సిన అవసరం లేకుండా అన్ని రకాల వైద్య సేవలు తాడేపల్లి గూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో అందించేందుకు కృషిచేస్తున్నా మన్నారు. గతంలో తాను ఈ ఆసుపత్రి కి ఇచ్చిన వెంటిలేటర్ ను మూలన పడేశారని, ఎంతో వ్యయ ప్రయాసలతో, దాతల సహకారంతో సమాకురుస్తున్న ఆధునిక వైద్య పరికరాలను ఆసుపత్రికి వచ్చే పేద వారికి అందుబాటులో ఉంచవల సిన బాధ్యత ప్రభుత్వ సిబ్బందిపై ఉందని అన్నారు. ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది రోగులకు ప్రేమతో సేవలందించాలని కోరారు. బిజెపి ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడు తూ తాడేపల్లిగూడెం నియోజక వర్గ అభివృద్ధి తో పాటు పేద ప్రజలను ఆదుకోవాలనే సహృద యం ఉన్న నాయకు డు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అని ప్రశంసించారు. కోట్లాది రూపాయల సొంత నిధులను పేదలకు దానం చేస్తున్న గొప్ప దాతృత్వంగల బొలిశెట్టి శ్రీనివాస్ ఆదర్శవంతమైన ప్రజా నాయకుడన్నారు. కార్యక్ర మం లో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ సుజాత, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఇనాం భూముల పట్టాల పంపిణీ

- ఉమామహేశ్వరంలో 39 మంది రైతులకు 83.64 ఎకరాల ఇనాం భూములపై రైతువారి పట్టాల పంపిణీ
- దశాబ్దాల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ రైతులకు భూ హక్కులు కల్పించిన ప్రభుత్వం
- లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.1.96 లక్షల ఆర్థిక సాయం అందజేత





విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : నియోజవర్గంలోని పెంటపాడు మండలం ఉమామహేశ్వరం లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇనాం భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది. బుధవారం నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొని అర్హులైన 39 మంది రైతులకు మొత్తం 83.64 ఎకరాల ఇనాం భూములకు సంబంధించిన రైతువారి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఇనాం భూముల సమస్యలను పరిష్కరించి రైతులకు శాశ్వత భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. పూర్తిస్థాయి పరిశీలన అనంతరం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు జారీ చేశామని, త్వరలోనే రైతులకు డిజిటల్ పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా అందజేయనున్నట్లు ప్రకటిస్తూ, భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆన్‌లైన్ నమోదు పూర్తైన వెంటనే అడంగల్ రికార్డుల్లో భూ యజమానుల పేర్లు నమోదవుతాయని, జిల్లాలో ప్రతి రైతుకూ తప్పులులేని పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడమే తమ లక్ష్యమని వివరించారు. ఈ భూముల సమస్య పరిష్కారంలో సహకరించిన గ్రామస్తులకు, రెవెన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ, భూములకు సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత మండల తహసీల్దార్‌ను సంప్రదించాలని రైతులకు సూచించారు.అనంతరం ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని, రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి పారదర్శకతతో మొదటి విడత కింద 39 మందికి ఈ పట్టాలు అందజేయడం ఆనందంగా ఉందన్నా రు. ఈ పట్టాల ద్వారా రైతులకు భూములపై పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయని, తద్వారా బ్యాంకు రుణాలు, పంట పెట్టుబడి సాయం, ఇతర ప్రభుత్వ పథకాలు సులభంగా పొందవచ్చన్నారు. ఇదే వేదికపై గ్రామానికి చెందిన లబ్ధిదారుల కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.1.96 లక్షలు అందజేశారు. నియోజకవర్గంలోని వికలాంగులకు పింఛన్లు నిరంతరంగా అందేలా దాతల సహకారంతో కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముందుగా గ్రామస్తులు మంగళ వాయిద్యాలు, వేద పండితుల ఆశీర్వచనాలతో కలెక్టర్, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని చిన్నారులతో కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉత్సాహంగా కోలాటం ఆడి గ్రామస్తులను ఆకట్టుకున్నారు. అనంతరం ఇన్‌చార్జి ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ సునీల్ కుమార్ చేతుల మీదుగా రైతులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీలక్ష్మి , ఎంపీడీవో రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు, వీఆర్వోలు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెంకు కార్మికుల వేతనాల పెంపుదలకై పోరాడుదాం!

## - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా



విజేత, బయ్యారం : మహబూబాబాద్ జిల్లా కొత్తపేట పెంకు కార్మికుల సమస్యల పరిష్కారం,వేతనాల పెంపుదల కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కొత్తపేటలో తెలంగాణ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం వై బాబుల శ్రీను, బుగ్గ రవి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా మాట్లాడుతూ దేశంలో అసంఘటిత రంగ కార్మికులు కోట్ల సంఖ్యలో ఉన్నప్పటికీ వారికి తగిన వేతనాలు, సంక్షేమ సదుపాయాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెంకు కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నప్పటికీ సరైన వేతనాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. పెంకు కార్మికుల వేతనాలు పెంచే వరకు ఉద్యమాలు, పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎస్.కె మదర్, రామ్ సింగులు అవినీతి, అక్రమాలకు పాల్పడిన కారణంగా తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ నుంచి తొలగించామని, వారికి ఐఎఫ్టియూతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నూతన కార్యవర్గం ఎన్నికతెలంగాణ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా వై బాబుల శ్రీను, కార్యదర్శిగా నెల్లూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎస్.కె పాషా, ఎన్ కోటయ్య, సహాయ కార్యదర్శులుగా పి సాంబయ్య, బుగ్గ రవి, కోశాధికారిగా వంగూరి వెంకన్నతో పాటు మరో15మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించిన కలెక్టర్ ఎమ్మెల్యే



విజేత, జయశంకర్ భూపాలపల్లి : భూపాలపల్లి రూరల్ మండలంలోని ఎస్.ఎం కొత్తపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి లారీల కొరత లేకుండా చూడాలని త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కటింగ్ లేకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు మరియు సంబంధిత అధికారులకు సూచించారు.మిల్లు యజమానులు ధాన్యం కట్టింగ్ అక్రమంగా చేసినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ డి.సి.ఓ మాలోతు వాళ్య నాయక్ రైతులు పాల్గొన్నారు.

# వాజేడు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

- ఎంపీడీవో ఆఫీస్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన షాపింగ్ కాంప్లెక్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది



విజేత, వాజేడు : ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం లో పాల్గొని లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అనంతరం అనారోగ్యంతో చికిత్స పొందిన రెండు కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా చే క్కులు రావడం జరిగింది. అట్టి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా సంబంధితులకు అందజేశారు...ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ కౌడగాని రాజేష్

**- ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకిట్ల పంపిణి**





విజేత, కమలాపూర్ : కమలాపూర్ మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ కౌడగాని రాజేష్ గ్రామ అభివృద్ధి మరియు గ్రామ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నాడని ఆ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆ గ్రామం లో ఉపాధి హామీ కూలీలకు రాజేష్ మజ్జిగ ప్యాకిట్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. మధ్యాహ్నం పూట బయటికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని అవసరమైతే తప్ప బయటికి రాకూడదని ఆయన అన్నారు. ఎండలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలను చూసి స్పందించిన రాజేష్ సుమారు 100 మంది ఉపాధి హామీ కులాలకు తన సొంత ఖర్చులతో మజ్జిగ ప్యాకిట్స్ పంపిణి చేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు మాట్లాడుతూ మా ఊరి గ్రామ ప్రజల సంక్షేమం కోసం పని చేసే సర్పంచ్ రాజేష్ అయినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ కు ఎంపికైన గిరిజన విద్యార్థి



విజేత, తరిగొప్పుల : తరిగొప్పుల మండల పరిధిలో ని బొత్తల పర్రె గ్రామానికి చెందిన ముడావత్ ఇందు అనే విద్యార్థిని బిఎఎస్ స్కీమ్ ద్వారా ఎస్టి మహిళా జనరల్ సీటుకు ఎంపికై స్టేషన్ ఘనపూర్ లోని సెయింట్ థామస్ హై స్కూల్ శివునిపల్లిలో ఐదవ తరగతిలో ప్రవేశం పొందింది. ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రంలోని ప్రముఖ ప్రైవేట్ లేదా కార్పొరేట్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుంది. ప్రైవేట్ పాఠశాలల్లో 5 తరగతికి, రెసిడెన్షియల్/హాస్టల్ వసతితో ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, భోజన వసతి, పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాం ఖర్చులను ప్రభుత్వమే నేరుగా సదరు పాఠశాలలకు చెల్లిస్తుంది.ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా తన కూతురు ఎంపికైనందుకుగాను విద్యార్థిని తల్లిదండ్రులు ముడావత్ రాజ్ కుమార్ పావని సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**- ఎంఎల్ఏ గండ్రసత్యనారాయణరావు..**



విజేత, చిట్యాల : భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు.మంగళవారం కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత లేకుండా చూడాలని,ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి కటింగ్‌లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మరియు సంబంధిత అధికారులకు సూచించారు.మిల్లు యజమానులు ధాన్యంపై అక్రమంగా కటింగ్‌లు విధించినట్లయితే వారి పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ , డి.సి.ఓ మాలోతు వాల్య నాయక్ , చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి గుమ్మడి శ్రీదేవి , స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : స్థానిక శాసనసభ్యులు, ప్రభు త్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకుంటూ ఆపదలో ఉన్న ఒక కుటుంబానికి కొండంత అండగా నిలిచారు. పట్టణం లోని 12వ వార్డుకు చెందిన బొలిశెట్టి సుబ్బారావు ఇటీవల అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. బాధిత కుటుం బాన్ని పరామర్శించి వారికి నైతిక ధైర్యాన్ని అందించారు. ఆ కుటుంబానికి తక్షణ ఉపశమనం కలిగించేలా తన స్వంత నిధుల నుండి రూ. 50,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సుబ్బారావు భార్య వరలక్ష్మి కి అందజేశారు. కష్ట కాలంలో మానవత్వంతో స్పందించి, తమకు ఆర్థిక సాయం అందించి ఆదుకున్న బొలిశెట్టి శ్రీనివాస్ కు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజల సుఖదుఃఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వామిని అవుతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పునరు ద్ఘాటించారు. కార్యక్రమంలో ప్రముఖ నాయకులు నల్లగంచు రాంబాబు , పాలూరి వెంకటేశ్వ రావు పాల్గొన్నారు.

## సున్నిపెంటలో త్రాగునీటి సమస్యలపై అధికారుల మొద్దు నిద్ర కాంట్రాక్టర్ నిర్లక్ష్యం







విజేత, శ్రీశైలంప్రాజెక : సున్నిపెంటలో తాగునీటి కటకట.. అధికారుల మొద్దు నిద్ర వీడకుంటే మహా ఉద్యమం!పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ, సీపీఐ నిరసన¦కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు నొప్పి తెలియకుండా రోజురోజుకూ పెంచుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా మరియు సున్నిపెంటలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. నాగిరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్మికులు యూనియన్ ఆఫీస్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి, ఇంధన ధరలు తగ్గించాలని ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. అధికారుల మొద్దు నిద్ర.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం:రెండు రాష్ట్రాలకు సాగునీరు తాగు నీరందించే శ్రీశైలం ప్రాజెక్టు పక్కనే ఉన్నా.. సున్నిపెంటలో 15 రోజులుగా చుక్క నీరు రాని దారుణ పరిస్థితి నెలకొందని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. నాగిరెడ్డి, సిపిఐ కార్యదర్శి పులి రాజు మండిపడ్డారు. ఇరిగేషన్, RWC అధికారులు నీటి సరఫరాను ఓ ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు అప్పజెప్పగా, అతని నిర్లక్ష్యం వల్ల సున్నిపెంట వాసులు దానికి మూల్యం అనుభవిస్తున్నారు. అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఇరిగేషన్ ఆఫీస్ వద్ద భారీ నిరసన చేపట్టి అధికారులకు వినతిపత్రం అందజేశారు. అధికారులకు తీవ్ర హెచ్చరిక : ఇరిగేషన్ అధికారులు వెంటనే మొద్దు నిద్ర వీడి, ప్రతిరోజూ సున్నిపెంట ప్రజలకు మంచినీరు అందేలా చూడాలని కె. నాగిరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలతో కలిసి ఫిల్టర్ హౌస్, సర్కిల్ ఆఫీస్ వద్ద భారీ ఎత్తున రాస్తారోకో, మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సోదరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలతో పోలీసులు స్నేహభావంతో మెలగాలి - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పోలీసులు ప్రజలతో స్నేహభావంతో మెలిగి మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. గ్రామీణ పోలీస్ సర్కిల్ కార్యాలయానికి ఆయన తన సొంత నిధులతో కొనుగోలు చేసిన బొలిరో వాహనాన్ని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ ఆష్మీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ పోలీస్ కార్యాలయం కూడా మిత్రుల సహకారంతో మరొక వాహనాన్ని అందజేస్తానని చెప్పారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న దృష్ట్యా దాతల సహకారంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వాహనాన్ని ప్రారంభించిన ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందజేస్తామ న్నారు. కార్యక్రమంలో డిఎస్పి విశ్వనాథ్, ఎమ్మార్వో రాజరాజేశ్వరి, పట్టణ సీఐ ఆది ప్రసాద్, రూరల్ సిఐ రవికుమార్, ఎస్సైలు రవికుమార్, స్వామి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీను, పుల్లా బాబి, వర్తనపల్లి కాశి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో జరుగుతున్న గృహ గణన నమోదు కార్యక్రమాన్ని మరో రెండు రోజుల్లో నూరు శాతం పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ**



విజేత , భీమ వ ర ం; క లెక్ట రేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్, పుర పాలక సంఘాలు మరియు మండలాల వారీగా గృహ గణన నమోదు ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గృహ గణన నమోదు కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోపు పూర్తి చేయడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా డోర్ లాక్ గృహాలు, ఖాళీగా ఉన్న ఇళ్లను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇండస్ట్రియల్ కాలనీలు, పారిశ్రామిక సంస్థల పరిధిలోని నివాస గృహాలు ఎక్కడా మిస్ కాకుండా ప్రత్యేక దృష్టితో నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో చార్జ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎన్యుమరేటర్లు సమన్వయంతో పనిచేసి ప్రతి గృహాన్ని కవర్ చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రోజువారీ ప్రగతిని సమీక్షించాలని సూచించారు. ఎటువంటి పొరపాట్లు, లోపాలు లేకుండా గృహ గణన నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహిస్తున్న గృహ గణన నమోదు ప్రక్రియ భవిష్యత్ ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనాలి

- రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం
- కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం
- తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర వెంటనే ఇవ్వాలి
- రైతన్నకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది
- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు



విజేత, జనగామ : జనగామ నియోజకవర్గం లోని కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో నిల్వ ఉంచిన ధాన్యం, మక్కలు నిన్న కురిసిన అకాల వర్షాల తో పూర్తిగా తడిసిపోయాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలను తాను స్వయంగా సందర్శించినప్పుడు బస్తాల కొరత, ధాన్యం లిఫ్టింగ్‌లో జాప్యం, కూలీల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అధికారులకు పలుమార్లు తెలపడం జరిగింది. అలాగే అకాల వర్షాలు వచ్చే సూచనలు ఉన్నాయని ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు.కొనుగోలు కేంద్రాల్లో కనీసం తార్పాలిన్లు,గోనె సంచులు, రవాణా సౌకర్యాలు వంటి ప్రాథమిక ఏర్పాట్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితి కేవలం జనగామ నియోజకవర్గానికే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్నది. నెల రోజులుగా రైతులు ధాన్యపు రాశుల వద్ద కాపలా కాస్తూ ఇబ్బం దులు పడుతున్నారని, ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్లే వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రైతు కష్టానికి విలువ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ప్రతి గింజను తేమ శాతంతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.తడిసిన ధాన్యం పేరుతో మిల్లర్లు, అధికా రులు కలిసి క్వింటాలుకు 4 నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు.ఈ దోపిడీని వెంటనే అరికట్టాలని కోరారు.కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు,హమాలీలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యుద్ధ ప్రాతిపదికన రవాణా సౌకర్యాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుతున్నాం. లేనిపక్షంలో రైతన్నకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే ప్రభుత్వ ధ్యేయం

**- మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి**



విజేత, జనగామ ప్రతినిధి : ప్రజలు చెత్తను రోడ్లమీద,కాలి ఇండ్ల స్థలాల ప్లాట్లల్లో వేయవద్దని మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రమైన జనగామ నగరంలోని పలు వార్డులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా యజమానులు ఇండ్లమధ్యల ఉన్న కాలి ప్లాట్లలో పెరిగిన చెట్లను తొలగించుకోవాలని, కొత్తగా ఇండ్లు కట్టుకుంటున్న వారు రోడ్ల పైన ఇసుక కంకర తదితరాలు పోసి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన సర్పంచ్ కొర్సా చంద్రలేఖ



విజేత, ములకలపల్లి : ములకలపల్లి మండల కేంద్రంలో రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నడిపల్లి సునంద మరియు సర్పంచ్ చంద్రలేఖ పాల్గొని విత్తనాలను పంపిణీ చేశారు.మండల వ్యవసాయ అధికారి (ఏవో) అరుణ్ బాబు మాట్లాడుతూ.. ప్రస్తుతం 200 క్వింటాళ్ల జీలుగ, 40 క్వింటాళ్ల జనుము, మరియు 5 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ విత్తనాలను ఆన్లైన్ ద్వారా పంపిణీ చేస్తారు. ఆసక్తి ఉన్న రైతులు వెంటనే తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను ఆఈ ఓ సంప్రదించాలని సూచించారు.ప్రభుత్వం ఈ విత్తనాలను 50 శాతం రాయితీపై అందిస్తోందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ నడిపల్లి సునంద కోరారు. పచ్చిరొట్ట ఎరువుల సాగు వల్ల భూసారం పెరుగుతుందని, తద్వారా రసాయన ఎరువుల వాడకం మరియు ఖర్చు తగ్గించుకోవచ్చని సర్పంచ్ చంద్రలేఖ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జహీరుద్దీన్, ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, ప్రముఖ రైతు నడిపల్లి నవీన్, కాంగ్రెస్ నాయకులు పువ్వాల మంగపతి, గాడి తిరుపతిరెడ్డి, శనగపాటి రవి, జుబ్బురు కేశవులు, పీఏసీఎస్ సీఈఓ మరియు ఏఈఓలు సుజాత, రమేష్, రజనీకాంత్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



విజేత, ములకలపల్లి : ములకలపల్లి మండ లం కొత్త గంగారం అల్లిగుంపు గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మరియు బొడ్రాయి మూడవ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు – రూ. 5000 విరాళంకార్యక్రమంలో భాగంగా తాటి వెంకటేశ్వర్లు గ్రామస్తులు, భక్తులతో కలిసి ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం కొరకు తన వంతుగా రూ. 5,000/- నగదును కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోడె చైతన్యకణితి సత్యనారాయణ, చెరుకూరి రవి, చిన్నం రామకృష్ణచల్లా రమేష్, చెన్నా, మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# మే 29న అండర్ 16 డిస్టిక్ బాస్కెట్ బాల్ సెలక్షన్

- క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చూసుకోవాలి
- బాస్కెట్ బాల్ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ మనోజ్, శ్వేతన్



విజేత, మణుగూరు : భద్రాద్రి కొత్తగూడెం బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మణుగూరులో మొట్టమొదటిసారిగా అండర్ 16 బాస్కెట్ బాల్ సెలక్షన్ మే 29 పీవీ కాలనీ సి ఆర్ క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు మణుగూరు బాస్కెట్ బాల్ క్లబ్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్, సెక్రెటరీ శ్వేతన్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మణుగూరు, అశ్వాపురం, భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం టేకులపల్లి ఇల్లెందు తో పాటు జిల్లాలోని క్రీడాకారులు ఆసక్తి ఉన్నవారు మే 29న సాయంత్రం నాలుగు గంటలకు మణుగూరు పి వి కాలనీ సి ఆర్ క్లబ్ లో రిపోర్ట్ చేయాలని కోరారు. క్రీడాకారులు తమ యొక్క ఆధార్ కార్డు, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తమ వెంట తీసుకురావాలని అన్నారు. ఇతర వివరాలకు శ్వేతన్ 8074519049,మనోజ్ కుమార్ 8522972354 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# నిరుపేద బాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ

**- లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం**



విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సేవా కార్యక్రమంలో ఈ ప్రాంతానికి చెందిన ఆరుగురు నిరుపేద బాలికలకు ఉచితంగా సైకిళ్లను అందజేశారు. విద్యాభ్యాసానికి దూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థినులకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.అనంతరం పేర్ని విశ్వేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి సుమతి ప్రభుత్వ ఆసుపత్రి మరియు బస్‌స్టాండ్ సెంటర్‌లలో రోగులు, ప్రయాణికులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమైన వారిని పలువురు అభినందించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ విస్తరణ విభాగం నిర్వాహకులు మందపాటి ప్రభాకర్ రెడ్డి, సత్తుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్, దారా కృష్ణారావు, దొడ్డా కృష్ణయ్య, మేదా లయన్స్ క్లబ్ నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, రాహ్మత్, ఎస్కే వలీ, మిద్దె శ్రీను, విజయ్ శారథి, పెనుగండ రమేష్, జంగా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో వృద్ధులు, వికలాంగులు, నిరుపేద కుటుంబాలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, విద్యాభివృద్ధి, ఆరోగ్య అవగాహన, సామాజిక సేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు.

# కరీంనగర్ అధికారులకు మున్సిపల్ కమిషనర్



విజేత కరీంనగర్ ప్రతినిధి : పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ప్రపోజ్ దేశాయి అధికారులను హెచ్చరించారు కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశం మందిరంలో బుధవారం భారతీయ విభాగం సూపర్వైజర్లు ఇన్స్పెక్టర్లు విజయవాడలతో సమీక్ష నిర్వహించారు నగరంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ అప్రమత్తత ముందస్తు సహాయక జాగ్రత్త చర్యలు ఇంకుడు గుంతల గుర్తింపు ఆన్లైన్ నమోదుపై చర్చించారు.

# రెండోసారి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

## సన్మానించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్



విజేత, చొప్పదండి : చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన ఇప్ప శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్ బుధవారంఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సభ్యులు,ఉద్యమ కవి గాయకులు, టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షులు గసికంటి కుమార్, సర్వ రెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షులు దీకొండ కుమార స్వామి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలక సంజీవ్,రాగంపేట కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దీకొండ రాజు, దళిత సీనియర్ నాయకులు దీకొండ అంజయ్య, చొప్పదండి సత్యం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమీడి శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాతర్లపల్లిలో కుటుంబ కలహాలు తండ్రి కొడుకులపై కత్తి దాడి తండ్రి మృతి



విజేత కరీంనగర్ : ఇల్లంతకుంట మండలం పాతర్లపల్లి లో బుధవారం కుటుంబ విభేదాల కారణంగా తండ్రి కొడుకుల పై కత్తి దాడి జరిగింది ఈ ఘటనలో నందికొండ రాజు45, మృతి చెందగా ఆయన కుమారుడు నిశాంత్ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు నిశాంత్ తెలిపిన వివరాల ప్రకారం ఇంటి పక్కన ఉండే చంటి అనే వ్యక్తి తమ తల్లిదండ్రులను ఇంటికి రాని వద్దని కొంతకాలంగా గొడవ పడుతున్నాడని నన్నుకత్తితో దాడి చేసి చంపుతానని బెదిరించాడని పేర్కొన్నాడు

# ఏఎంసీ చైర్మన్ కూతురి నూతన నామకరణ మహోత్సవం

## - హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



విజేత, చొప్పదండి : చొప్పదండి పట్టణం లోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేష్,సౌజన్య దంపతుల కుమార్తె నామకరణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి నిండునూరేళ్లుఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఏఎంసీ చైర్మన్ కొత్తూరు మహేష్ సౌజన్య దంపతుల కుమార్తె నామకరణ మహోత్సవంలో దంపతులు పెట్టిన నామధేయంతో చిన్నారి కృతిక ను ఆశీర్వదించి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా స్థానిక చొప్పదండిమున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల మానస, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# అర్నకొండ - మల్యాల ఎక్స్ రోడ్డు డబుల్ లైన్ పనులకు శంకుస్థాపన - రూ.50 కోట్లతో రహదారి నిర్మాణం

## పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





విజేత, చొప్పదండి : చొప్పదండి మండలం అర్నకొండ గ్రామం నుండి మల్యాల ఎక్స్ రోడ్డు వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రెండు వరుసల రహదారి నిర్మాణ పనులకు రూ.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి.మంగళవారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి చొప్పదండి శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ,చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తీసుకుని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ రోడ్డు వల్ల నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టుకు వెళ్ళడానికి భక్తులకు, ప్రయాణికులకు చాలా సులభతరం అవుతుందని తెలిపారు.త్వరితగతిన పనులు పూర్తి చేసి తొందర్లోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే మేడిపల్లిని ఆర్నకొండ గ్రామస్తులు గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ వైస్ చైర్మన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ మున్సిపల్పాలకవర్గం,పలువురు సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మార్కెట్ పాలకవర్గం, గ్రామ శాఖ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్కార్యకర్తలు, బిజెపి పట్టణ మండల కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెదురుగట్టలో 'ధరతీ మాతా బచావో అభియాన్' సమావేశం

## - పంట అవశేషాలు కాల్చవద్దు కాల్చితే జరినామా రైతులకు అవగాహన కల్పించిన



విజేత, చొప్పదండి : చొప్పదండి మండలంవెదురుగట్ట గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం సర్పంచ్ అధ్యక్షతన 'ధరతీ మాతా బచావో అభియాన్' నిగ్రాని సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారిని మమత మాట్లాడుతూ, రైతులు వరి కొయ్య కాలు, మొక్కజొన్న, ఇతర పంట అవశేషాలు కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని సూచించారు. పంట వ్యర్థాలు కాల్చడం వల్ల పర్యావరణ,నేల కాలుష్యంతో పాటు నేల సారం క్షీణించి పంట ఎదుగుదల,దిగుబడితగ్గిపోతుందని వివరించారు. నేలలోని మిత్ర పురుగులు,వానపాములు చనిపోయి నేల గుల్లబారడం తగ్గుతుందన్నారు.ఒకవేళ పంట అవశేషాలు కాల్చితే జరిమానా విధిస్తామనిహెచ్చరించారు. వానాకాలం సాగుకు సిద్ధంగా ఉండాలని, లైసెన్స్ డీలర్ల వద్దనే విత్తనాలు కొని రసీదు పొందాలని, విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. పంటకాలంపూర్తయ్యేవరకు రసీదు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోని వారు నెలాఖరులోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. వరి సన్న రకాలు, పంట వైవిధ్యీకరణలో భాగంగా ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి. శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఎం. సమత, గ్రామ సెక్రటరీ, వార్డు సభ్యులు,నిగ్రాని సమితి మెంబర్లు,ఏఈఓ సంపత్, గ్రామ రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం ఆస్థి ఇండ్లు నష్టాన్ని పరిశీలించిన తహసీల్దార్ అంబటి రజిత



విజేత, కరీంనగర్ : ఈదురుగాలులతో కూడిన వర్షం వలన బూరుగుపల్లి, నాగిరెడ్డి పూర్, గంగాధర లో తడిసిన దాన్యం, జరిగిన ఆస్తి/ఇండ్లు నష్టాన్ని స్థానిక సర్పంచ్ లతో కలసి పరిశీలించిన తహసీల్దార్ అంబటి రజిత బూరుగుపల్లి గ్రామంలో సర్పంచ్ దూడం కళ్యాణ్ తో కలసి దాన్యం కొనుగోలు కేంద్రంలో తడసిన దాన్యం ను పరిశీలించి, అట్టి తడసిన దాన్యం బస్తాలను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు, అనంతరం గ్రామంలో రేకుల షెడ్డులు కూలిపోయిన బాధిత కుటుంబాలను పరిశీలించి, జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదికలను తయారు చేసి ప్రభుత్వానికి ప్రతగిపాదనలు తయారు చేయడం జరుగునని తెలిపినారు ఆతదుపరి నాగిరెడ్డి పూర్ లో జరిగిన ఆస్తి నష్టాన్ని సర్పంచ్ తో కలసి బాధిత కుటుంబాలను పరిశీలించి నష్ట నివేదికలను తయారు చేసి పంపించడం జరుగుతుంది అని తెలిపినారు అలాగే స్థానిక ఎ యం సి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన చేసి కొనుగోలు చేసిన తడసిన ధాన్యం బస్థాలను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించి లారీలను సమకూర్చినారు..ఈ కార్యక్రమాలలో బూరుగుపల్లి సర్పంచ్ దూలం కళ్యాణ్, నాగిరెడ్డి పూర్ సర్పంచ్ గునుకొండ యశోద బాబు, సీఈఓ రమేష్, దూలం అంజయ్య, లు పాల్గొన్నారు...

# చొప్పదండిలో బీసీ నైపుణ్య కేంద్రం ఏర్పాటు చేయాలి

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేసిన గుంటి స్వరూప



విజేత, చొప్పదండి : చొప్పదండి మండలం లోని వెనుకబడిన తరగతుల యువతీ, యువ కులకుఉపాధి,నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప కోరారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, చొప్పదండి మండల ప్రజాప్రతినిధు, యువజన సంఘాల తరపున వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుంటి స్వరూప మాట్లాడుతూ, చొప్పదండి మండలంలో అధిక సంఖ్యలో బీసీ సామాజి కవర్గానికి చెందినయువతఉన్నప్పటికీ,సరైన నైపుణ్య శిక్షణ కేంద్రాలు, ఉద్యోగ మార్గదర్శక వ్యవస్థల లేమితో వేలాది మంది నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంత యువతకు కంప్యూటర్ విద్య, సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. వినతిపత్రంలో చొప్పదండిలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బీసీ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కంప్యూటర్, డిజిటల్ నై పుణ్యాలతో పాటు ఆధునిక పరిశ్రమలకు అనుగుణమైన టెక్నికల్ కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించాలని కోరారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రత్యేక స్వయం ఉపాధి కోర్సులు నిర్వహించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్, యువతకు కెరీర్ గైడెన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్టార్టప్‌లు, చిన్న వ్యాపారాల స్థాపనపై అవగాహన సదస్సులు నిర్వహించి, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను చొప్పదండి మండలంలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని పేర్కొన్నారు.దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని తెలిపారు. వినతిపత్రంలోని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# రైతులను పట్టించుకోని చొప్పదండి ఎమ్మెల్యే

## చొప్పదండి మార్కెట్ కొనుగోలు కేంద్రంలో అన్నదాతల అరిగోస

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



విజేత, చొప్పదండి : ఆరుగాలం కష్టించి, అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చి తాము పండించిన, వరి ధాన్యం, మొక్కజొన్న పంటలను అమ్ముకునేందుకు కొనుగోలు సెంటర్కు వచ్చిన రైతులకు 20 రోజులుగా నిరీక్షణ తప్పడం లేదనీ వెంటనే కొనుగోళ్ళు వేగవంతం చేయాలని, గన్నీ సంచుల కొరత నివారించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం రోజున చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులోని మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు సెంటర్ నుసందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి గారికి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, మార్కెట్లో మధ్య దళారుల దోపిడిని అరికట్టాలని, రైతులకు సరిపడా గన్ని సంచులు తెప్పించాలని, తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న ప్రైవేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. వారం రోజుల్లో మార్కెట్లో ఉన్న దాన్యం మొక్కజొన్న పంటను పూర్తిగా కొనుగోలు చేస్తామని, రైతుల సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్ళు వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ చొప్పదండి మార్కెట్ కొనుగోలు సెంటర్లో అన్నదాతలు ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే రైతుల సమస్యలు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అయ్యుండి కూడా రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనదన్నారు.కొనుగోలు సెంటర్లలో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతున్న స్థానిక శాసనసభ్యులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వెంటనే జోక్యం చేసుకొని కొనుగోలు సెంటర్లలో సమస్యలు పరిష్కరించి రైతాంగానికి అండగా ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రంలో 20 రోజులుగా రైతులు మార్కెట్లో జాగారం చేస్తున్నా, పట్టించుకునే ప్రజా ప్రతినిధులు, అధికారులు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి మొక్కజొన్న,ధాన్యం తడిసిందని, తడిసిన ధాన్యాన్ని మొక్కజొన్న పంటను ఎలాంటి కొర్రీలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంటాలు అయిన మొక్కజొన్న ను లోడింగ్ చేయకపోవడం మూలంగా బస్తాల వద్ద రోజుల తరబడి పడి కాపులు తప్పడం లేదన్నారు. వెంటనే కొనుగోళ్ళు యుద్ధ ప్రాతిపదికన జరపాలని, తూకం వేసిన బస్తాలు అదే రోజు లిఫ్ట్ చేయాలని డిమాండ్ చేశారు. గన్ని సంచుల కొరత తీవ్రంగా ఉందని, అధికారులే రైతులను గన్ని సంచులు తెచ్చుకోవాలని చెప్తున్నారని, విధి లేని పరిస్థితిలో రైతులు గన్ని సంచులు కొనుగోలు చేస్తున్నారన్నారు. సుతిలి దారం సైతం రైతే కొనుగోలు చేసుకునే పరిస్థితి రావడం సిగ్గుచేటు అన్నారు. అధికారులకు ముందస్తు ప్రణాళికలు లేకపోవడం మూలంగా పంటను మద్దతు ధరకు అమ్ముకోవడం కోసం మార్కెట్లో అన్నదాతలు ప్రతినిత్యం అరిగోస పడుతున్నారన్నారు. ముఖ్యంగా మార్క్ పేడ్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. 'ఎద్దు ఏడ్చిన ఎవుసం' రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డది చరిత్రలో లేదన్నారు' రవాణా కోసం లారీల సమస్య తీవ్రంగా ఉందని, జిల్లా అధికారులు జోక్యం చేసుకొని లారీల కొరతను తీర్చాలన్నారు. క్వింటాల్కు 15 రూపాయలు రవాణా చార్జీల కోసం అక్రమంగా వసూలు చేస్తున్నారని అన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాల్సిన జిల్లా అధికార యంత్రాంగం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నట్లనీ ప్రశ్నించారు. ఒకవైపు అకాల వర్షాలు పడుతున్న కొనుగోళ్ళు వేగవంతం చేయకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. మార్క్ఫెడ్ సిబ్బంది తగినంతగా లేకపోవడం మూలంగా కొనుగోళ్ళు ఆలస్యం అవుతున్నాయి అన్నారు. వెంటనే తగినంత సిబ్బందిని నియమించి కొనుగోళ్ళు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు తర్వాత రైతుల వేలిముద్రలు రాకపోవడం మూలంగా అనేక మంది రైతులు తాము పండించిన పంటను మద్దతు దరకుఅమ్ముకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలిముద్రలకు ప్రత్యామ్నాయంగా ఐరిష్ తీసుకోవాలన్నారు.కొనుగోలు సెంటర్లలో సరిపడా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఏలాంటి పైరవీలకు, రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా రైతుల పంటలను ప్రాధాన్యత క్రమంలో కొనుగోలు చేసి, కాటా వేయాలని డిమాండ్ చేశారు.కనీస మద్దతు ధరకు, బహిరంగ మార్కెట్లో ధరకు సుమారు క్వింటాల్కు 500 నుండి600 వరకు వ్యత్యాసం ఉండడంతో మధ్య దళారులు రైతుల బలహీనతను ఆసరా చేసుకుని దోచుకుంటున్నారన్నారు. ఎప్పుడు లేని విధంగా రైతులకు నిబంధనలను విధించడం సిగ్గుచేటు అన్నారు. మొక్కజొన్న ఎకరానికి 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని అధికారులు చెప్తున్నారని, ఎకరానికి 30 నుండి 40 క్వింటాళ్ల పంట రైతు చేతికి వస్తుందని మిగతా పంటను ఎక్కడ అమ్ముకోవాలో అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. నిబంధనలు తొలగించి రైతు పండించిన పంట మొత్తం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్లలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగానే ఉందని, జిల్లా అధికారులే ప్రతినిత్యం పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా, రైతులకు అండగా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని, పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే కేంద్రం కొనుగోలు చేస్తుందని, మిగతా 30 లక్షల టన్నుల బియ్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు.రాష్ట్రంలో పండించిన ప్రతి పంటను కొనుగోలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. కొనుగోలుచేసే పాత్ర నుండి, విమర్శించే పాత్రకు రావడం బీజేపీ దివాలాకోరు రాజకీయ విధానాలకు నిదర్శనం అన్నారు.ప్రారంభంలోనే విక్రయించిన వరి ధాన్యం ,మొక్కజొన్న పంటల డబ్బులు రైతుల అకౌంట్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.పంట పండించుటకు పెట్టుబడులు, కౌలు, కూళ్ళు ఇవ్వాల్సి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, మండల కన్వీనర్ గంగిపెల్లి కుమార్, మాఊరపు శ్రీనివాస్,మారం సత్తయ్య, పలువురు పాల్గొన్నారు

# విచ్చలవిడిగా మట్టి, ఇసుక రవాణా

- రెచ్చిపోతున్న మట్టి ఇసుక మాఫియా..
- చూచి చూడనట్లు పొండి..
- ప్రజాప్రతినిధి ఆదేశం..





విజేత, అమలాపురం ప్రతినిధి : అంబేద్కర్ కోనసీమ జిల్లా లో ఇటీవల మట్టి ఇసుక మాఫియా విపరీతంగా పెరిగిపోయింది వ్యవసాయ పనులు పూర్తవటంతో కాలవ గట్ల పైన డ్రైయిన్ గట్లపైన చేలల్ల లోను యదేచ్ఛగా మట్టి తవ్వకాలు పెరిగిపోయాయి. ట్రాక్టర్ల పై అక్రమంగా మట్టి ఇసుకను రాత్రి వేళల్లో రవాణా చేస్తున్నారు. పచ్చని పంట చేనులను చెరువులుగా మార్చేస్తున్న మట్టిని,రెండువేల నుంచి మూడువేల రూపాయల వరకు అమ్మేస్తున్నారు.ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. అల్లవరం, ఉప్పలగుప్తం, అయినవిల్లి, కాట్రేనికోన, మామిడికుదురు, పి గన్నవరం , తదితర ప్రాంతాల్లో మట్టి ట్రా క్టర్లు విచ్చలవిడిగా తిరుగుతూ రోడ్లను పాడు చేస్తున్న సంబంధిత అధికారులు ఏమీ పట్టించుకోవడం లేదు.ఇసుక మట్టి దందాకు అధికారి పార్టీ నాయకులే అండ ఉండటమే కారణంగా అధికారులు వారిపై చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల ఓడలరేవులో రెండుసార్లు మైనింగ్ అధికారులు రెండు జెసిపి లు నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి అల్లవరం పోలీస్ స్టేషన్కు అప్పగించారు. మరల రెండవసారి ఉప్పలగుప్తం ఉప్పూడి సరిహద్దుల్లో రవాణా అధికారులు ట్రాక్టర్లను అదుపులో తీసుకున్నారు. రాజోలు నగరం దీవులు లో విచ్చలవిడిగా రేత్రి పగలు లేకుండా మట్టిని, ఇసుకుని తరలించేస్తున్నారు. రికార్డు లేని, కాలం చెల్లిన ట్రాక్టర్లతో మట్టి మాఫియా విపరీతంగా మట్టి ఇసుక రవాణా చేయడంతో ఆ రహదారుల్లో చాలామందిని ట్రాక్టర్లు ప్రమాదాలకు గురైన ఘటనలు ఉన్నాయి. ఇసుక మాఫియా ట్రాక్టర్లో లారీలతో రెచ్చిపోయి ఆక్సిడెంట్లు చేసిన ఏ అధికారులు కూడా పట్టించుకోవటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే ఫ్లడ్ బ్యాంకు ఏరియా ప్రక్కన గోదావరి చెంతనే భారీగా ఇసుకను లారీ ట్రిప్పర్లతో విచ్చలవిడిగా యదేచ్ఛగా రవాణా చేస్తున్న రోడ్లపై ఆటోలని యాక్సిడెంట్లు చేసి మనుషులు చనిపోతున్న ఏ అధికారి స్పందించరని దీనికంతటికి ప్రధాన కారణం అధికార పార్టీ నాయకుల అండదండలే అని ప్రజలు విమర్శిస్తున్నారు ప్రత్యక్షంగా ఒక మండల సమావేశాల్లో కొంతమంది నాయకులు ఒక ప్రజాప్రతినిధికి దృష్టికి తీసుకువచ్చి వేసవి కాలంలో రైతులు పనిచేస్తారు మట్టి తీయకుండా రెవిన్యూ వారు ఇబ్బందిపెడుతున్నారు పోలీసు వారు పట్టుకుంటున్నారు అని కొంతమంది నాయకులు ఒక ప్రజాప్రతిని దృష్టికి తీసుకువచ్చి ఆ సమావేశంలో ఒక రెవిన్యూ అధికారిని ఆ సమావేశంలో అడగగా మట్టి అనేది మైనింగ్ అధికారులకు తప్ప మాకు పర్మిషన్ లేదు అని చెప్పగా సమావేశంలోనే చూచుచున్నట్లు ఉండాలని ఆ ప్రజా ప్రతినిధి అనటం విశేషం. ముళ్ళు వచ్చి ఆకు మీద పడిన ఆకెళ్లి ముల్లు మీద పడిన ఆకుకే నష్టం అన్నట్టు కొంతమంది రెవెన్యూ అధికారులు తల పట్టుకుంటున్నారు.కంచే చేనుని మేస్తే రైతు ఏమి చేయగలడు అన్న చందంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇక పోలీసు అధికారులైతే మాత్రం ఎండా కొండ లేకుండా ఆ పోలీస్ స్టేషన్ కార్యాలయం ఎదుటే రోడ్డు పై ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు మూడు తపాలుగా వెళ్లే వాహనదారులను మండుటెండల్లో చంటి బిడ్డలతో వెళుతున్న వాహనదారులు కూడా ఆపి రికార్డులు చూపించిం డం టూ ఆపటమే వారి పని ఇక వేరే పని ఏమీ లేదని ప్రధాన రహదారుల్లో కానీ ఇరుకు రహ రహదారుల్లో కానీ పోలీసు పెట్రోలింగ్ కానీ పోలీస్ పహారా గాని ఉండదు,రోడ్డు ప్రమాదాలు యాక్సిడెంట్లు కళ్ళముందే జరుగుతుంటుంటే వీళ్ళకి ఏమీ పట్టదని వాహనాచోధకులు మరియు జిల్లాలో ఉన్న ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రజలు ప్రాణాలు కాపాడాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలు కోరుచున్నారు.